

3 లో..

## పెరుగుతున్న క్రెడిట్ కార్డు డిఫాల్టర్లు


NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక





3 లో..

## వయాకామ్ బోర్డులోకి నీతా, ఆకాశ్ అంబానీ


తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, ఆదివారం 29-09-2024 సంపుటి : 15 సంచిక : 95, పేజీలు 12 వెల : 4/-




# హైడ్రా కాదాది హైడ్రోజన్ బాంబు

- బాధితులకు అండగా ఉంటాం..
- మూసి పరివాహక ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ
- కూల్చివేతల బాధితులతో హరీశ్ సమావేశం
- కన్నీటితో తమ గోడును వెలిబుచ్చిన నిర్వాశితులు
- తమ కష్టార్జితాన్ని కూలగొడుతున్నారంటూ మూసీ ప్రజల ఆవేదన
- అఖిలపక్షం సమావేశానికి డిమాండ్
- విధివిధానాలు ఖరారు చేసేకే ముందుకు వెళ్లాలని సూచన
- బాధితుల కోసం పార్టీ కార్యాలయంలో లీగల్ టీమ్ ఏర్పాటు
- ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని వెల్లడి

హైడ్రా రాష్ట్రంలో హైడ్రోజన్ బాంబులా మారిందని దుయ్యబట్టారు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు . తాజాగా. కష్టపడి కట్టుకున్న ఇళ్లు కూల్చేస్తే ఎలా అని మండిపడ్డారు. కూకట్‌పల్లి పరిధిలో బలవన్మరణానికి పాల్పడిన బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు.బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు.


వార్త 2లో

# హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఒక రోజు పర్యటన నిమిత్తం ఇవాళ ఉదయం 11:50 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి..గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సీఎస్, నగర మేయర్, అధికారులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మేడ్చల్ జిల్లా శామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం బొల్లారంలోని రాష్ట్రపతి నివాసానికి చేరుకుని అక్కడ భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.



# స్వర్ణాంధ్రగా ఎపిని చేద్దాం..సూచనలు, సలహాలు ఇవ్వండి

- కలల సాకారంలో భాగస్వాములు కండి
- అందరికి ఆహ్వానం పలికిన చంద్రబాబు

అమరావతినీలగిరి వార్త ప్రతినిధి

స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేసుకోవడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా మీ వద్ద ఏమైనా ఆలోచనలు ఉన్నాయా ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 కోసం మీ సూచనలు మాకు పంపించండి అని కోరారు. సూచనలను ప్రజలు వెబ్ పోర్టలకు పంపించాలని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆత్మహత్యతో, మూసీ మార్కింగ్‌తో హైడ్రాకు సంబంధం లేదు



- సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించిన కమిషనర్
- అవాస్తవాలతో ప్రజలలో ఆందోళనలు రేకెత్తించవద్దు
- బుచ్చమ్మ ఇల్లు ఎఫ్ టి ఎల్ పరిధి లేవు
- అనుమానాలతో ఆమె బలవన్మరణం
- మూసి ప్రక్షాళనతో హైడ్రాకు ఏ సంబంధం లేదు
- తాము ఎటువంటి మార్కింగ్,సర్వే చేయడం లేదు
- తేల్చి చెప్పిన హైడ్రా చీఫ్ రంగనాథ్

వార్త 2లో

కూకట్పల్లి యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచ్చమ్మ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శివయ్య దంపతులు వారికి పెళ్లిళ్లు చేసి కట్నంగా తలో ఇల్లును రాసి ఇచ్చారు. అయితే జలా శయాల ఎఫ్ఎల్ పరిధిలో నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చి వేస్తున్న విషయం తెలిసిందే. అయితే తమ బిడ్డలకు ఇచ్చిన ఇళు కూల్చివేస్తారనే మనస్తాపంతో తల్లి బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడినట్లు వార్తలు వైరల్‌గా మారాయి.. దీంతో హైడ్రా చీఫ్ రంగనాథ్ స్పందించి వివరణ ఇచ్చారు.



## కూల్చి వేతలన్నీ హిందువులవే

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. "పారాణి ఇంకా ఆరణలేదు. తోరణాల కల వాడనేలేదు" అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు.



## నిజాం కంటే దుర్మార్గమైన పాలన..

### రేవంత్ సర్కార్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

- పేదల ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక
- మూసీ పరివాహకంలోనే రాత్రి బస.. నచ్చజెప్పి పంపిన పోలీసులు

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో సామాన్య ప్రజల్లో భయం సృష్టిస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నివాసాలను కూల్చివేస్తామంటూ అధికారులు పలు కాలనీల ప్రజలకు నోటీసులు ఇవ్వడంతో శుక్రవారం ఆయన మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని జొన్నబండ వడ్డెర బస్తీ, చైతన్యపురి, కొత్తపేట డివిజన్‌ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ ఈటలకు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

# నగరం చుట్టూ డంపింగ్ యార్డులు..

### ప్యారానగర్, లక్దారం, ఖానాపూర్, మల్కాపూర్‌లో స్థలాల గుర్తింపు

### - బల్దియాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆమ్రపాలి లేఖ

హైదరాబాద్ సిటీ: నీలగిరి వార్త ప్రతినిధి

మహానగరం చుట్టూ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై వ్యర్థాల భారం తగ్గించేలా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించారు. ఆ భూములను బల్దియాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లకు కమిషనర్ ఆమ్రపాలి లేఖ రాశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేఖలో కోరారు.

ప్యారానగర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలోని ఖానాపూర్, సంగారెడ్డి పటాన్‌చెరు మండలంలోని లక్దారం, దుండిగల్, చౌటుప్పల్‌లోని మల్కాపూర్ ప్రాంతాల్లో భూములను డంపింగ్ యార్డు ఏర్పాటుకు గుర్తించారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడి రైడ్స్ ఖండిస్తున్నా

### పీసీసీ రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

మంత్రి పొంగులేటిపై ఈడి రైడ్స్ పై పీసీసీ రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ ఖండించారు. బిజెపి అగ్ర నేతల సలహాల మేరకే ఈడి రైడ్స్ జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రతీకారచర్యలో భాగంగానే కొనసాగుతుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరణ చూసి ఓర్వలేకే నాయకులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకు లకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్ట దానికి ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం మంచిది కాదని హెచ్చరించారు. పదేళ్ల ఈడి దాడుల్లో 97 శాతం దాడులు ప్రత్యక్ష నాయకులపై జరిగాయన్నారు.



# హైడ్రా కాదాది హైడ్రోజన్ బాంబు

**బాధితులకు అండగా ఉంటాం..**

**మూసి పరివాహక ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ**

**కూల్చివేతల బాధితులతో హరీశ్ సమావేశం**

**కన్నీటితో తమ గోడును వెలిబుచ్చిన నిర్వాశితులు**

**తమ కష్టార్జితాన్ని కూలగోడుతున్నారంటూ మూసీ ప్రజల ఆవేదన**

**అఖిలపక్షం సమావేశానికి డిమాండ్**

**విధివిధానాలు ఖరారు చేసేకే ముందుకు వెళ్లాలని సూచన**

**బాధితుల కోసం పార్టీ కార్యాలయంలో లీగల్ టీమ్ ఏర్పాటు**

**ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని వెల్లడి**

హైదరాబాద్:నీలగిరి వార్త ప్రతినిధి

హైడ్రా రాష్ట్రంలో హైడ్రోజన్ బాంబులా మారిందని దుయ్యబట్టారు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు . తాజాగా. కష్టపడి కట్టుకున్న ఇళ్లు కూల్చేస్తే ఎలా అని మండిపడ్డారు. కూకట్‌పల్లి పరిధిలో బలవన్మరణానికి పాల్పడిన బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు.బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. హైడ్రా కూల్చివేతల బాధితులతో ఆయన మాట్లాడారు. వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో బాధితులు కన్నీళ్లతో తమ గోడును వెళ్లబోసుకున్నారు..నలభై ఏళ్లుగా మూసీ ప్రాంతంలో ఉంటున్న తమను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తమ రెక్కల కష్టంతో పైసా పైసా కూడబెట్టుకుని కట్టిన ఇళ్లను తమ కళ్లముందే కూల్చేవేస్తామని ప్రభుత్వం నోటీస్‌లు జారీ చేసిందని గోల్లుమన్నారు . ఇన్నేళ్లలో ఎప్పుడు లేనిది ఇప్పుడు ఈ ప్రభుత్వం పేదల ఉసురు తీసేందుకు సిద్ధమైందంటూ బోరున విలపించారు.. ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ జోక్యం చేసుకుని తమను కాపాడాలని హరీశ్ ను వేడుకున్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. అఖిలపక్షాలతో మాట్లాడిన తర్వాతే మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలపై సర్కార్ ముందుకు వెళ్లాలని హరీశ్‌రావు తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ తాము ప్రజలను ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. మూసీ నిర్వాసితులకు బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సుందరీకరణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ నదిలో పేదల రక్తం, కన్నీళ్లను పారిస్తోందని ఫైర్ అయ్యారు. ఒక్కొక్క పైసా కూడబెట్టి ఎంతో కష్టపడి, ఎన్నో ఆశలతో కట్టుకున్న ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చేస్తే పేదలు ఎక్కడి పోవాలని ప్రశ్నించారు. . సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పనుల కారణంగా విశ్వనగరం హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతింటోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా వందరోజుల్లోనే ఆరు హామీలను అమలు చేస్తామని చెప్పిన అంశంపై దృష్టిపెడితే బాగుటుందన్నారు.ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నిం చారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు.

# ఆత్మహత్యతో, మూసి మార్కింగ్‌తో హైడ్రాకు సంబంధం లేదు

**సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించిన హైడ్రా కమిషనర్**

**అవాస్తవాలతో ప్రజలలో ఆందోళనలు రేకెత్తించవద్దు**

**బచ్చమ్మ ఇళ్లు ఎఫ్ టి ఎల్ పరిది లేవు**

**అనుమానాలతో ఆమె బలవన్మరణం**

**మూసి ప్రక్షాళనతో హైడ్రాకు ఏ సంబంధం లేదు**

**తాము ఎటువంటి మార్కింగ్,సర్వే చేయడం లేదు**

**తేల్చి చెప్పిన హైడ్రా చీఫ్ రంగనాథ్**

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

కూకట్పల్లి యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచ్చమ్మ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శివయ్య దంపతులు వారికి పెళ్లిళ్లు చేసి కట్నంగా తలో ఇల్లును రాసి ఇచ్చారు. అయితే జలా శయాల ఎఫ్ఎఎల్ పరిధిలో నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చి వేస్తున్న విషయం తెలిసిందే. అయితే తమ బిడ్డలకు ఇచ్చిన ఇళుకూల్చివేస్తారనే మనస్తాపంతో తల్లి బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడినట్లు వార్తలు వైరల్‌గా మారాయి.. దీంతో హైడ్రా చీప్ రంగనాథ్ స్పందించి వివరణ ఇచ్చారు.

**బుచ్చమ్మ ఇళ్లకు నోటీస్‌లే ఇవ్వలేదు**

యాదవ బస్తీలోని బుచ్చమ్మకు చెందిన మూడు ఇళ్లకు హైడ్రా ఎవరికి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని రంగనాథ్ చెప్పారు.. బుచ్చమ్మ ఆత్మహత్యపై కూకట్పల్లి ఇన్స్పెక్టర్తో మాట్లాడానని అంటూ శివయ్య దంపతుల కూతుర్లుకు రాసిచ్చిన ఇళ్లు కూకట్పల్లి చెరువుకు సమీపంలోనే ఉన్నప్పటికీ ఎఫ్ఎల్ పరిధికి దూరంగా ఉన్నాయన్నారు. కూల్చివేతల్లో భాగంగా తమ ఇళ్లను కూలుస్తారనే భయంతో వారి కూతుర్లు బుచ్చమ్మను ప్రశ్నించారన్నారు. దీంతో మనస్తాపానికి గురైన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుందని. ఈ ఘటనతో హైడ్రాకు సంబంధం లేదని చెప్పారు.

**మూసీ ప్రక్షాళనలో హైడ్రా జోక్యం లేదు**

వివరణ లేకుండా హైడ్రా గురించి మీడియాలో గానీ, సామాజిక మాధ్యమాల్లోగానీ వార్తలు భయాలు పుట్టించవద్దని మీడియాకు, సోషల్ మీడియా నిర్వహకులను కోరారు రంగనాథ్ . రాష్ట్రంలో జరుగుతున్న కూల్చివేతలను హైడ్రాకు ఆపాదిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. కూల్చివేతలకు సంబంధించి మూసీ పరిధిలో చేపట్టిన ఏ సర్వేలోనూ హైడ్రా భాగం కాలేదన్నారు. మూసి నదిలో శనివారం భారీగా ఇళ్లను కూల్చివేయబోతున్నట్లు నకిలీ వార్తలు విపరీతంగా ప్రచారం అవుతున్నాయన్నారు. కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ప్రత్యేక ఎజెండాతో హైడ్రాపై అవాస్తవ, నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. ఈ విషయాన్ని మీడియా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. హైడ్రా కూల్చివేతల గురించి అనవసర భయాలు వద్దని అన్నారు.. పేదలు, మధ్యతరగతి ప్రజలు నివశిస్తున్న ఇళ్లను కూల్చివేతల చేపట్టబోమని చెప్పారు.



# డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు

**పూటకో మాట మాట్లాడడం జనగ్‌కు అలవాటే**

**హోంమంత్రి అనిత**

**ఘాటు విమర్శలు**

గుంటూరు, నీలగిరి వార్త ప్రతినిధి

డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే జగన్ తిరుమల పర్యటనను ఆపేసుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత ఆరోపించారు. శనివారం ఉదయం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారని, నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు.



జగన్‌ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే అని అన్నారు. తిరుమలకు వెళ్లడానికి జగన్‌కు ఇష్టం లేదనీ, డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారనీ అనిత అన్నారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని అనిత విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారని అనిత తెలిపారు.

# వైసిపి రాకతో దిగజారిన తిరుపతి ప్రతిష్ట

**కల్తీ నెయ్యి వాడకంపై సిట్ నిజాలు తేలస్తుంది**

**విశాఖను గట్టెక్కించే ప్రయత్నాల్లో కేంద్రం**

**కేంద్రమంత్రి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ**

న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి

వైసీపీ అధికారంలోకి వచ్చాక తిరుపతి ప్రతిష్ఠ దిగజారిందని,టీటీడీ లడ్డూ వివాదంపై కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ స్పందించారు. లడ్డూ విషయంలో తొమ్మింది మందితో సిట్ ఏర్పాటు చేశారని.. లడ్డూ విషయంలో అవకతవకలు బయటకు వస్తాయన్నారు. విశాఖ ఉక్కును గట్టెక్కించేందుకు శాశ్వత ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో దేవలయాలపై దాడులు జరిగితే ఒక్కరిపైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రామతీర్థంలో రాముడి తల తీశారని.. అంతర్వేదిలో రథం దగ్ధం చేశారన్నారు. కొవ్వు పదార్థాలు కలిసిన నెయ్యిని దిగుమతి చేసుకున్నారన్నది వాస్తవమని స్పష్టం చేశారు. లాబ్ రిపోర్ట్స్ ఉన్నాయన్నారు. గతంలో ఏడు కొండలను రెండు కొండలు చేద్దామనుకున్న వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. హిందుధర్మం ప్రకారం దంపతులు పట్టు వస్త్రాలు ఇచ్చేవారని.. కానీ జగన్ ఒక్కరే ధర్మానికి వీరుద్ధంగా పట్టు వస్త్రాలు ఇచ్చారని తెలిపారు. డిక్లరేషన్ ఇవ్వాలన్నది చాలా సంవత్సరాలుగా ఉన్న నిబంధన అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుపతి వెళ్లారన్నారు. తిరుమల అవకతవకలపై సిట్ దర్యాప్తు చేసి నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ హయాంలో టీటీడీని తన కుటుంబ సభ్యుల ఆధీనంలో పెట్టుకున్నారని ఆరోపించారు. తిరుపతిని జగన్ కుటుంబ సభ్యుల చేతుల్లో పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్వామి వారిని కించపరిచే వారు బయటపడరని.. అవసరమైతే కేంద్రం తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. టీటీడీ లడ్డు వివాదంపై ఇప్పటికే కావాల్సిన వివరాలను కేంద్రం అడిగిందని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ప్రజల సెంటిమెట్లను నిలబెట్టేలా ప్రయత్నిస్తున్నామని కేంద్రమంత్రి చెప్పారు. స్టీల్ ప్లాంట్ విషయంలో కొత్త పక్రియ ఏమి లేదని స్పష్టం చేశారు. 2014 ముందు ఉన్న ప్రభుత్వం నిర్ణయాలపైనే ప్రస్తుతం చర్చ జరుగుతుందన్నారు. ఉద్యోగుల భద్రత,సెంటిమెంట్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ప్రత్యామ్నాయాల గురించి ఆలోచన చేస్తున్నామన్నారు. వాస్తవ పరిస్థితులు పరిశీలన చేసి శాశ్వత పరిష్కారం కోసం పని చేస్తున్నామని తెలిపారు. ప్యాకేజీలతో తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఆర్థిక మంత్రి నుంచి ప్రధాని దృష్టికి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని, ఉద్యోగులకు నష్టం కలగకుండా చూడాలని ఆలోచన చేస్తున్నామన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉన్న పరిశ్రమలు లాభాల్లో ఉన్నాయన్నారు. అవసరం లేకపోయినా విస్తృతపరచడం, గత పాలకుల నిర్ణయాలు, రాయబరేలిలో పరిశ్రమలు పెట్టడం, వేల కోట్లు పెట్టుబడులు పెట్టడం వల్ల స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి వెళ్ళిందన్నారు. నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని వెల్లడించారు. కేంద్రం సాయం చేస్తూ పరిశ్రమను లాభల్లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇది ప్రజా ధనం.. నష్టాల్లో ఉన్న పరిశ్రమ కోసం నిధులు ఖర్చు చేసే పరిస్థితి లేదని తెలిపారు. ఆర్థికమంత్రికి స్టీల్ ఎ÷-లాంట్‌పై అవగాహన ఉందన్నారు. సెయిల్, ఎన్ఎండీసీ అధికారులతో సమావేశం అయ్యానని.. సెయిల్ ఆధ్వర్యంలో ఉన్న పరిశ్రమలు లాభాల్లో ఉన్నాయని. కొన్ని అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న పరిశ్రమను విలీనం చేసే సమయంలో సాంకేతిక సమస్యలు ఉంటాయని..వాటిని అధిగమించాలనే అంశంపై సెయిల్ అధికారులతో చర్చ జరిపానన్నారు. ఆర్ఐఎన్ఎల్ దగ్గర అదనంగా ఉన్న 1500 ఎకరాల భూమిని ఎన్ఎండీసీకి ఇచ్చి ఆర్థిక సహకారం, పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే దానిపై ఎన్ఎండీసీ సంస్థతో చర్చించినట్లు తెలిపారు. కార్మికులు ఆందోళన చెందడం సహజమని.. సాధ్యాసాధ్యాలను అర్థం చేసుకోవాలన్నారు. ఉద్యోగులు, కార్మికులను తప్పు పట్టడం లేదని తెలిపారు. ఉత్పత్తి ఎంత.. కార్మికులు ఎంత అన్న సమాచారం తీసుకున్నామన్నారు. మిగతా సంస్థలతో పోలిస్తే విశాఖ స్టైల్ ఎ÷-లాంట్‌లో కార్మికులు ఎక్కువ ఉన్నారని.. ఉత్పత్తి తక్కువగా ఉందన్నారు. కార్మికులను బాధ్యులను చేయలేమన్నారు. సమర్థవంతమైన అధికారులను నియమించామని తెలిపారు. పనిలేనప్పుడు కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించక తప్పదన్నారు. నష్టాలు భరించే పరిస్థితి ప్రభుత్వానికి లేదని.. శాశ్వత పరిష్కారం కోసం పనిచేస్తున్నామని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడించారు.

# కల్తీ నెయ్యిపై విచారణ

**తిరుపతి చేరుకున్న సిట్ బృందం**

తిరుపతి, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుపతికి చేరుకుంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల వెళ్లనున్నారు. ఇప్పటికే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతికి చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమా మహేశ్వర్ (విజయవాడ), సూర్యనారాయణలు సీఐ సత్యనారాయణ (అన్నమయ్య జిల్లా) తిరుపతికి చేరుకున్నారు. సిట్‌లో సభ్యుడు తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. ముందుగా పోలీసు గెస్టు హౌస్‌కు చేరుకున్న సిట్ బృందం.. ఆపై తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలకు వెళ్లి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలని సిట్ బృందం కలువనుంది. ఆపై తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం సభ్యులు దర్శించుకోనున్నారు. ఆ తరువాత తిరుమల అన్నమయ్య భవన్ సిట్ సమావేశం కానుంది. కాగా... తిరుమల లడ్డూ వివాదాన్ని సీరియస్‌గా తీసుకున్న సర్కార్ నెయ్యి కల్తీపై విచారణకు సిట్‌ను నియమించిన విషయం తెలిసిందే. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్‌లో పనిచేసిన గోపీనాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. మరి కాసేపట్లో ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఈ సిట్ టీమ్‌లో మరి కొంతమంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలను ఏపీ ప్రభుత్వం నియమించనుంది. కాగా.. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన నిజనిజాలు వెలుగులోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వెంటనే చంద్రబాబు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది.

# కమిషన్‌కు తప్పడు సమాచారం ఇస్తారా

**ఈఎన్సీ వెంకటేశ్వర్లు తీరుపై పై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం**

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా.. సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా.. దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు.


# యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

**కమిటీని వేసి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం**

**భద్రచలం ఆయన విస్తరణకు భూసేకరణకు నిర్ణయం**

యాదాద్రి,నీలగిరి వార్త ప్రతినిధి

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభించేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతలను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులు స్వామి బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ ఛైర్‌పర్సన్‌గా, దేవాదాయ శాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటీడీఏ ఉపాధ్యక్షుడు జి.కిషన్‌రావు,యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధి కారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ మరో జీవో జారీ చేసింది.---



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# నాణ్యత లేని మందులు



అధిక రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులకు మార్కెట్‌లో దొరికే 50కి పైగా మందులలో నాణ్యత లేదని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) తన తాజా సర్వేలో వెల్లడించడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలో కొత్త మందులు, క్లినికల్ ట్రయల్స్ ఆమోదానికి బాధ్యత వహించే ప్రభుత్వ ఉన్నత సంస్థ సిడిఎస్‌సిఒ. అలాంటి సంస్థ నాణ్యత లేని మందులు ఇప్పటికే మార్కెట్‌లో విరివిగా అమ్ముడవుతున్నాయని హెచ్చరించిందంటే వ్యాపార వర్గాలు ఎంతకు తెగించాయో విదితమవుతోంది. వీటిలో అత్యధికం సన్ ఫార్మా, హెటెరో డ్రగ్స్ వంటి ప్రముఖ కంపెనీలవి కావడం గమనార్హం. సన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన పల్మోసిల్ (సిల్డెనాఫిల్ ఇంజెక్షన్) నిర్దిష్ట బ్యాచ్ నాణ్యత లేనిదిగా నిర్ధారణయ్యింది. అయితే ఆ నాణ్యతలేని ఉత్పత్తిని తాము తయారు చేయలేదనీ, అది నకిలీదని సన్‌ఫార్మా పేర్కొంది. ఇదే కంపెనీ తయారు చేసిన పాంటోసిడ్, దీంతో పాటు గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ద్వారా తయారైన రక్తపోటును నియంత్రించటం కోసం ఉపయోగించే రెండు మందుల కలయిక అయిన టెల్మా హెచ్ లోనూ నాణ్యత లేదని వెల్లడైంది. గ్లెన్‌మార్క్ సైతం నిర్దిష్ట బ్యాచ్‌ను తాము తయారు చేయలేదని వివరణ ఇచ్చింది. ఇలా ప్రైవేటు కంపెనీల మందుల విషయంలో ఆయా బ్యాచ్ నెంబర్ల ఉత్పత్తి తమది కాదంటూ వెంటవెంటనే ప్రకటనలిచ్చి మార్కెట్‌లోనూ వినియోగదారుల్లోనూ తమ ప్రతిష్టకు భంగం కలగకుండా చూసుకుంటున్నాయి.

మరి మార్కెట్ లోకి ఇవెలా వచ్చాయి? ఇప్పటికే ఆయా మందులు వాడిన రోగుల సంగతి ఏమిటి? వాటి దుష్ప్రభావం పడి జరిగిన నష్టమేమిటి అన్నది ఎవరికీ తెలియదు. వాటిలో చాలా మందులు దీర్ఘకాలంపాటు వాడుతారు కనుక జరిగే నష్టమూ ఎక్కువగానే ఉంటుంది. మరి దాన్ని భర్తీ చేసేదెవరు? తప్పుడు మందులు కట్టబెట్టిన దోషులపై చర్యలేమిటి? ఇలాంటివన్నీ సమాధానంలేని లేదా రాని ప్రశ్నలే!

గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేవు. మిగతా ప్రాంతాల్లో ఉన్న ఆ మాత్రం సేవలు కూడా పేదలకు దూరమే! బాగా డబ్బున్న బాబులకు ఏ జబ్బు వచ్చినా ఫర్వాలేదు కానీ నానాటికీ వైద్యం ఖరీదైపోయి సామాన్యులకు అందడం లేదు. నిలకడైన ఆదాయం కలిగిన వారు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకుంటే వారికి మాత్రం ఒకమేరకు అవకాశం కలుగుతోంది. ఇక మిగతా వారెవరైనా వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్తే ఏదో ఒక స్థిరాస్తికి చెల్లు చీటీ రాసుకోవాల్సిందే! ఏ ఆస్తీ లేనివారి ప్రాణాలు గాల్లో దీపాలు. ఇదీ నేడున్న దుస్థితి. ఇటువంటి నేపథ్యంలో జబ్బు తగ్గించవలసిన మందులు కూడా నాణ్యత లేనివైతే ప్రజల పరిస్థితి ఏమిటి? నాణ్యతా ప్రమాణాల మేరకు మందులు అందజేయని కంపెనీలను నియంత్రించకుండా విచ్చలవిడి దోపిడీకి కంపెనీలకు అవకాశం కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వానిదే ఇందుకు బాధ్యత కాదా? ఇందులోనూ కేంద్రం కొన్ని కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాసేలా వ్యవహరించడం మరీ దారుణం. ఆధ్యాత్మిక గురువుగా చెప్పబడే బాబా రామ్‌దేవ్ 'పతంజలి' వ్యాపార సామ్రాజ్య విస్తరణకు కేంద్ర ప్రభుత్వ వత్తాసే ముఖ్య కారణమన్నది జగమెరిగిన సత్యం. మందులుగా చలామణీ అవుతున్న కొన్ని పతంజలి ఉత్పత్తులు అసలు మందులే కావనీ సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలు తేల్చినా వాటిని నిషేధించలేదు. కనీసం కట్టడి చేయలేదు.

# పెరుగుతున్న క్రెడిట్ కార్డు డిఫాల్టర్లు

### రూ.2.6 లక్షల కోట్లకు బకాయిలు

### తిరిగి చెల్లించడంలో యువత విఫలం

న్యూఢిల్లీ :




ఇటీవల క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇదే క్రమంలో బకాయిలు చెల్లించలేక క్రమంగా డిఫాల్టర్లు పెరిగిపోతున్నారు. ఇది రుణగ్రహీతల బలహీన ఆర్థిక పరిస్థితులకు అద్దం పడుతోంది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ డాటా ప్రకారం.. 2023 మార్చి ముగింపు నాటికి 1.6 శాతంగా ఉన్న డిఫాల్టర్లు.. 2024 జూన్ నాటికి 1.8 శాతానికి పెరిగారు. మరోవైపు బకాయిల విలవ భారీగా పెరిగిపోతోంది. 2024 మార్చి ముగింపు నాటికి క్రెడిట్ కార్డు బకాయిలు ఏకంగా రూ.2.6 లక్షల కోట్లకు ఎగిశాయి. ఇంతక్రితం ఏడాది మార్చి నాటికి ఈ విలువ రూ.2 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కరోనాకు ముందు 2019 మార్చి నాటికి బకాయిలు రూ.87,686 కోట్లుగా ఉన్నాయి. గడిచిన ఐదేళ్లలో ప్రతీ ఏడాది సగటున 24 శాతం చొప్పున పెరుగుతూ రావడం ఆందోళనకర అంశం."యువ మిలీనియల్స్ క్రెడిట్ కార్డు మొత్తం పరిమితిని ఉపయోగిస్తున్నారు. అనంతరం నేరుగా డిఫాల్ట్ చేస్తున్నారు. రుణాన్ని కూడా తిప్పికొట్టకుండా డిపాల్టర్లుగా మారుతున్నారు." మాక్వారీ పరిశోధన విశ్లేషకుడు సురేష్ గణపతి పేర్కొన్నారు. క్రెడిట్ కార్డులలో నికర నష్టాలు 5–6 శాతానికి దగ్గరగా ఉన్నాయన్నారు. గడిచిన త్రైమాసికంలో ఎస్‌బిఐ కార్డు 7.5 శాతం నికర క్రెడిట్ లాస్ (ఎన్‌సిఎల్)ను చవి చూసిందన్నారు."రుణగ్రహీత వాయిదాలలో తిరిగి చెల్లిస్తారనే ఆలోచనతో తొలుత పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేయడంతో డిఫాల్ట్ ప్రారంభమవుతుంది. కానీ ఈ బాకీపై కొన్ని సార్లు సంవత్సరానికి 48 శాతం వరకు వడ్డీనీ చెల్లించాల్సి వస్తుంది. కనీస మొత్తాన్ని చెల్లించే వరకు రుణగ్రహీత పరిస్థితి దిగజారుతుంది. ఆ తర్వాత డిఫాల్ట్ అవుతున్నారు." అని డెట్ రిలీఫ్ వేదిక ఫ్రీడ్ సిఇఒ రితేష్ శ్రీవాస్తవా పేర్కొన్నారు.

## కొత్తగా 9.2 లక్షల కార్డుల జారీ..

ఈ ఏడాది ఆగస్టులో కొత్తగా 9.2 లక్షలకు పైగా క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయని ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంతక్రితం జులైలో 7.55 లక్షల కార్డులను అందించాయి. మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్య 10.55 కోట్లకు చేరాయి. ఈ కార్డుల జారీలో ప్రతీ ఏడాది సగటున 15.6 శాతం పెరుగుదల నమోదవుతోంది. గడిచిన ఆగస్టు నెలలో హెచ్‌డిఎఫ్‌సి అత్యధికంగా 2.41 లక్షల కార్డులను జారీ చేసింది. ఐసిఐసిఐ బ్యాంక్ 1.45 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ 1.27 లక్షలు, ఎస్‌బిఐ కార్డ్స్ 1.1 లక్షల చొప్పున కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేశాయి.

# కేంద్రం అప్పుల వేట




### వచ్చే ఆరు నెలల్లో రూ.6.61 లక్షల కోట్లు లక్ష్యం

### సెక్యూరిటీల జారీతో సమీకరణ

న్యూఢిల్లీ :

అప్పుల సమీకరణపై మోడీ సర్కార్ దృష్టి పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి మార్చి కాలం ద్వితీయార్థం (హెచ్2)లో రూ.6.31 లక్షల కోట్ల రుణాలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా అప్పులను పొందాలని నిర్దేశించుకుంది. దీంతో రెవెన్యూ లోటును పూడ్చుకోనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. "2024–25 బడ్జెట్‌లో రూ.14.01 లక్షల కోట్ల అప్పులను తీసుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో 47.2 శాతానికి సమానమయ్యే రూ.6.61 లక్షల కోట్లను ద్వితీయార్థంలో మార్కెట్ల నుంచి పొందాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం డేటెడ్ సెక్యూరిటీలను జారీ చేయడంతో పాటుగా సావరిన్ గ్రీన్ బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.20,000 కోట్ల అప్పులను తీసుకోవాలని నిర్ణయించాం." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ అప్పులను 21 వారాల్లో వేలం ద్వారా పొందనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 3,5,7,10,15,30,40,50 సంవత్సరాల కాలపరిమితి కలిగిన సెక్యూరిటీలను జారీ చేయనుంది. రూ.14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.15.43 లక్షల కోట్ల అప్పులను సమీకరించారు.

# మొండి బాకీల రికవరీకి వన్‌టైం సెటిల్‌మెంట్ : ఐడిబిఐ బ్యాంక్ వెల్లడి

న్యూఢిల్లీ :

మొండి బాకీల పరిష్కారానికి రుణ గ్రహీతలకు వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఐడిబిఐ బ్యాంక్ తెలిపింది. "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన' పథకంలో భాగంగా 2021 మార్చి 31 ముందు నాటికి నిరర్థక ఆస్తులను సులభంగా పరిష్కరించనున్నట్లు తెలిపింది. కష్టాల్లో ఉన్న రుణగ్రహీతకు సంబంధించిన రూ.10 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు రుణాలను అర్హత ప్రమాణాలకు లోబడి పరిష్కరించుకోవచ్చుని పేర్కొంది. రుణగ్రహీతలకు సంబంధిత శాఖలో సంప్రదింపులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంక్ తెలిపింది.

IDBI BANK

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# వయాకామ్ బోర్డులోకి నీతా, ఆకాశ్ అంబానీ




న్యూఢిల్లీ :

రిలయన్స్ ఇండిస్ట్రీస్, వాల్ట్ డిస్నీకి చెందిన మీడియా వ్యాపారాల విలీనాల నేపథ్యంలో వయాకామ్ 18 బోర్డులోకి కొత్తగా నీతా అంబానీ, ఆకాశ్ అంబానీని తీసుకున్నారు. రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు చెందిన ఎంటర్‌టైన్‌మెంట్ విభాగం సంస్థ వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీనం ప్రక్రియ తుది దశకు చేరుకుంటున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది. రెండు సంస్థల సమగ్రతను పెంపొందించేందుకు వయాకాం 18 డైరెక్టర్ల బోర్డును పునర్వ్యవస్థీకరిస్తున్నారు. విలీన కంపెనీలో రిలయన్స్ ఇండిస్ట్రీస్, అనుబంధ సంస్థలకు 63.16 శాతం వాటా ఉంటుంది. మిగతా 36.84 శాతం వాటా వాల్ట్ డిస్నీకి ఉంటుంది. సంయుక్త సంస్థ బాధ్యతలను నీతా అంబానీ చూసుకోనున్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఒప్పందం

### రెండు జల విద్యుత్ కేంద్రాల నిర్మాణం

హైదరాబాద్ : మహారాష్ట్రలో 21 వేల కోట్ల పెట్టుబడితో 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) ఒప్పందం కుదుర్చుకుంది. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గురువారం జరిగిన ఒప్పంద కార్యక్రమంలో అక్కడి జల వనరుల శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి దీపక్ కపూర్, మేఘా సంస్థ తరపున కంపెనీ ప్రెసిడెంట్ ఆర్‌వీఆర్ కిషోర్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ నీటి వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. కామోడ్ వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ఐదేళ్ళలో, ఘోస్లా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును మూడున్నరేళ్లలో అందుబాటులోకి తేనున్నామన్నారు.



# జెఎన్‌యూకు ఓపెన్ వర్సిటీ భూమి ఇవ్వరాదు

## సిఎం రేవంత్‌కు విద్యావంతుల లేఖ

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయించడం సరికాదంటూ ..సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యావేత్తలు బహిరంగ లేఖ పంపారు. లేఖ రాసిన వారిలో ఎమ్మెల్సీ కోదండరామ్, హరగోపాల్, ఘంటా చక్రపాణి, దొంతి నరసింహరెడ్డి ఉన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫ÷న్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నామమాత్రం ఫీజుతో విద్య అందిస్తున్న ఏకైక వర్సిటీ అంబేద్కర్ విశ్వవిద్యాలయం అని చెప్పారు. దీన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పేర్కొన్నారు. దీనికి కేటాయించిన భూమిని మరో వర్సిటీకి కేటాయించవద్దని అన్నారు.

# డిసిఎం వ్యాన్ బోల్తా

## 16 గోవులు మృత్యువాత

**జనగామ, నీలగిరి వార్త ప్రతినిధి**

ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాను బోల్తాపడిన సంఘటనలో 16గోవులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వావిలాల శివారులో ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో 16 ఆవులు మృతి చెందాయి. కొన్ని ఆవుల తీవ్రంగా గాయపడ్డాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. డిసిఎంను అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

## త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

# స్వర్ణాంధ్రకు సలహాలు ఇవ్వండి: సిఎం చంద్రబాబు

**అమరావతి,**

స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను పంపవచ్చన్నారు. ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు
ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

# వైసిపి అబద్దాల ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలి

## పార్టీ నేతలకు చంద్రబాబు హెచ్చరికలు

అమరావతి, వైకాపా వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మనం ప్రజలకు నిజం చెప్పే లోపు జగన్ అబద్దాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం-పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పుపెట్టిన ఘటనలో పోలీసుల తీరుపై సీఎం వద్ద నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితులు వైకాపా నేతలంటూనే రాజకీయ ప్రమేయం లేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడాన్ని నేతలు ప్రస్తావించారు. విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రులు అనిత, డోల బాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు అయ్యారు.

# నా రాజకీయ గురువు పవన్ కళ్యాణ్






ప్రకాశంజిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమిశెట్టి వెంకటేశ్వర్లు శనివారం నాడు నీలగిరి వార్త దినపత్రిక నూతనంగా ఏర్పాటుచేసిన "మనసులో మాట" ఇంటర్వ్యూలో తనకు రాజకీయ గురువు పవన్ కళ్యాణ్ నని చెప్పారు.తల్లి,తండ్రి, గురువు దైవంతో సమానం అంటారని,తనకు పవన్ కళ్యాణ్ కూడా దైవంతో సమానమన్నారు. తాను విద్యార్థి దశ నుండే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడినంటూ, గడిచిన దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ వృత్తితోనే కుటుంబ బాధ్యతను నెట్టుకొస్తూ, పవన్ కళ్యాణ్ బాటలోనే అప్పటినుండి నేటి వరకు తన ప్రయాణం సాగుతూనే ఉంటుందంటూ భీమిశెట్టి తెలిపారు.అలాగే ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కోసం



ఆయన నాకు దైవంతో సమానం : భీమిశెట్టి వెంకటేశ్వర్లు
పవన్ కళ్యాణ్ గొప్ప త్యాగమూర్తి...
కాబోయే సీఎం పవన్ కళ్యాణే...
మూడు జిల్లాల కన్వీనర్ గా వాసన్న...
నిత్యం బోధన చేస్తూనే.. జిల్లా ప్రధాన కార్యదర్శి స్థాయికి...

**బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల మధ్య పొత్తు కోసం పవన్ కళ్యాణ్ పట్టువదలని విక్రమార్కుడిలా పని చేశారన్నారు.ఏపీ ప్రజల కోసం ఆయన ఓ త్యాగమూర్తిలా మారారని చెప్పారు.సొంత అన్నయ్య నాగబాబు టిక్కెట్‌ను కూడా ఆయన పొత్తు కోసం వదులుకున్నారని ఈ సందర్భంగా భీమిశెట్టి గుర్తు చేశారు.రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తప్పక బాధ్యతలు చేపడతారని తాను విశ్వసిస్తున్నట్లుగా ఆయన ఘంటపరంగా తెలిపారు.

# దుమారం రేపుతున్న జగన్ వ్యాఖ్యలు

## హిందూమతం..డిక్లరేషన్‌పై జగన్ అక్కసు మండిపడ్డ తెలుగుదేశం మంత్రులు

**అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి**

హిందూమం, తిరుమల డిక్లరేషన్‌పై మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. జగన్ అహంకారపూరిత వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. 'వాట్ కైండ్ ఆఫ్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులరిజమ్ ఈజ్ దిస్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులర్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. ఇదెక్కడి హిందూత్వం, ఇదెక్కడి హిందూయిజం.' అంటూ ప్రెస్ మీట్ లో జగన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ టీడీపీ నేతలు కౌంటర్లిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఇదెక్కడి వితండవాదం అని ట్వీట్ వేశారు. హిందూ మతాన్ని తప్పుబట్టడం అహంకారం అని చెప్పారు. పరమత సహనం, మత సామరస్యం పట్టని జగన్ ది మూర్ఖత్వం అని లోకేష్ విమర్శించారు 'దేశాన్ని తక్కువచేసి కించపరచే ఇదెక్కడి ధిక్కారం..?' అంటూ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. జగన్ వ్యాఖ్యలను మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. దేశ సంప్రదాయాలు పాటించకపోగా, ఆ సంప్రదాయాలను బహిరంగంగా కించపరుస్తున్న జగన్ ను వెంటనే దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎలాంటి దేశంలో బతుకుతు న్నామో.. అంటూ జగన్ చేసిన వ్యాఖ్యల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మతానికైనా కొన్ని సిద్ధాంతాలుంటాయని, వాటిని గౌరవించేవారే మంచి పౌరులు అవుతారన్నారు. మత విశ్వాసాలు, దేశ సంప్రదాయాలను కించపరుస్తూ, జగన్ రాజకీయ లబ్ది పొందాలనుకోవటం బాధాకరం అని గొట్టిపాటి అన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలతో అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను జగన్ కొల్లగొట్టారని విమర్శించారు. అదే దేశంలో ఉంటూ..ఆ దేశ సంప్రదాయా లను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తిరుమలకు అన్య మతస్తులు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన పాటించాలని చెప్పే సరికి.. ఏకంగా దేశాన్ని, మత సామరస్యాలను కించపరుస్తున్నారని ఇదెక్కడి ఘోరం అని అన్నారు. దేశమన్నా, ఈ దేశ సంప్రదాయాలన్నా జగన్ కు ఏమాత్రం గౌరవం లేదని.. ఆ విషయాన్ని తనకు తానే బయటపెట్టుకున్నారని చెప్పారు. దేశ సంప్రదాయాలను కించపరిచే జగన్, ఈ దేశంలో మాత్రం ఎందుకుండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిలదీశారు. ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత కూడా జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆఖరి నిమిషంలో తన పర్యటనను రద్దు చేసుకున్న జగన్, పోలీసులు నోటీసులిచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసత్యాలతో ఆయన ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జగన్ పర్యటన సందర్భంగా వైసీపీకి చెందిన ఏఒక్క నాయకుడినైనా పోలీసులు గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్ ని తిరుమలకు రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదని, తిరుమల వెళ్లేందుకు జగన్ కే ఇష్టం లేదని అన్నారు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేక జగన్ తన పర్యటన ఆపేసుకున్నారని చెప్పారు. తిరుమలలో ప్రసాదం ఇస్తేనే తినకుండా పక్కన పెట్టేవాళ్లు ఆ ప్రసాదం రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు అనిత. లడ్డూ రుచి గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని, ఆయన ఏనాడైనా తిరుమల లడ్డూ తిన్నారా అని అడిగారు. డిక్లరేషన్ ఇవ్వాలని అడిగితే, దళితుల అంశాన్ని ముడిపెట్టి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు అనిత. తన మతం మానవత్వం అని జగన్ అంటున్నారని, ఆయన నోటి వెంట వచ్చిన ఆ మాటతో.. ఆ పదమే సిగ్గు పడుతుందని కౌంటర్ ఇచ్చారు.

# మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిని కలిసినసీఎస్సీ అసోసియేషన్ ప్రతినిధులు

**బచ్చన్నపేట, నీలగిరి వార్త ప్రతినిధి**

:రాష్ట్ర సివిల్ సప్లయిశాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని శనివారం సీఎస్సీ బిలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.రాష్ట్రంలో పని చేస్తున్న సీఎస్సీడిజిటల్ కేంద్రాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్కార్డు రిజిస్ట్రేషన్, ఎడిట్ ఆప్షన్ మైగ్రేషన్, సొంత గ్రామానికి మార్పు వంటి పదుపాయాలను కల్పిస్తూ సీఎస్సీద్వార సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్, ఉపాధ్యక్షులు వినాయక్, కోశాధికారి నాగరాజులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైయస్ఆర్సీపీ నాయకులు ప్రత్యేక పూజలు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 28.

తిరుమల లడ్డు ప్రసాద విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయములో శనివారము వైయస్ఆర్సీపీ నాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎర్రగొండపాలెం శాసన సభ్యులుతాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల తో పెద్ద దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నాయకులు, లక్ష్మీ నరసింహ స్వామికి ఆలయ పూజారి సుదర్శనాచార్యులు ప్రత్యేక పూజలు శనివారము నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం కూడానిర్వహించారు.ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ గంట. వెంకట రమణారెడ్డి, ఎంపీపీగుమ్మ పద్మజ భర్త యలేష్,జి.లాల్ నాయక్., వై. లింగారెడ్డి, ఓ.నాగేశ్వరరావు, అల్లు, రాంభూపాల్ రెడ్డి, పల్ల. మల్లికార్జున,చంద్రకాంత్ నాయక్, వల్లభనేని పవన్ కుమార్, లక్ష్మి రెడ్డి,చిట్యాల శ్రీనివాసరెడ్డి, చిట్యాల. వెంకటేశ్వర రెడ్డి, చల్ల వెంకట్ రెడ్డి, సుమారు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజలు,100 మంది పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో సీజనల్ డి సిజెస్ పై అవగాహన

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 28.

పెద్ద దోర్నాల మండలం చింతల ప్రాథమిక కేంద్రం పరిధిలోని దోర్నాల గ్రామము ఎస్టి కాలనీలో సీజనల్, డిసిజెస్ పై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు,సూపర్వైజర్ ఇశ్రాయేలు మాట్లాడుతూ ఈ సీజన్లో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున,కాచి చల్లార్చి వడబోసిన నీరు తాగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించినారు. ఆరోగ్యం, విద్యను గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. డెంగ్యూ జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దోమలు కొట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాల న్నారు. నీటి డ్రమ్ముల పైన, నీటి బిందెల పైన, నీటి తొట్లపైన మూతలు ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ ఇశ్రాయేలు ,ఆరోగ్య కార్యకర్త వాలిబాయి, ఆశ కార్యకర్త సరోజినీ,సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. పవన్ కళ్యాణ్ విమర్శించే నైతిక హక్కు కోల్పోయిన వైసీపి నేతలు



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 సెప్టెంబర్)

జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు

ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో జనసేన పార్టీ తాలుకా నాయకులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మతి స్థిమితం పాలయ్యారని, అదేవిధంగా వైసీపి నేతలు కనీసం ఎన్డీఏ కూటమినైనా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నైనా విమర్శించే నైతికతను కోల్పోయారని పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ వైసీపీ నాయకులు వారి ప్రభుత్వ హయాంలో తిరుపతి దేవస్థానంనకు, లడ్డూ ప్రసాదంనకు సంబంధించి జరిగిన తప్పులను సాక్ష్యాత్తు కేంద్ర ప్రభుత్వం ఎన్డీడీబి ఫుడ్ ఎంక్వయిరీ ల్యాబ్ వారు ఏఆర్ డైరీ వారు లడ్డూ ప్రసాదం తయారీ కోసం వాడిన నెయ్యి కల్తీ నెయ్యి అని రిపోర్టులతో సహ బయటపెడితే, ఘోరంగా జరిగిన ఈ తప్పును యావత్ దేశంలోని ప్రతి హిందువు ముక్తకంఠంతో ఖండిస్తూ సంప్రోక్షణం చేస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షించు కోవాలని కోరుకుంటుంటే ఈ పనికిమాలిన వైసీపీ నేతలు, వారి నాయకుడైన జగన్మోహన్ రెడ్డి వారి తప్పును ఒప్పుకోకుండా మా పవన్ కళ్యాణ్ మీద పడి ఏడుస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు, వైసీపీ నేతలారా మీరు మీ నాయకుడి పిలుపు మేరకు చేయాల్సింది చేయాల్సింది గుళ్ళకు వెళ్లి పూజలు, ప్రార్ధనలు కాదని తక్షణమే పార్టీ ప్రక్షాళన అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు జనసేన పార్టీ తాలుకా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని సీఎం చంద్రబాబు అపవిత్రం చేసారంటూ వైసీపీ చీఫ్ జగన్మోహన్ రెడ్డి పిలుపు



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 సెప్టెంబర్)

శ్రీ వారి లడ్డు విషయంలో అబద్ధపు ప్రచారంతో మహాపచారం చేసిన చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించమని కోరుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్నమయ్య సర్కిల్లో ఉన్నటువంటి శ్రీ వెంకట సాయి దేవలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి తనయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మరియు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి తెలుసుకొని మాట్లాడు నజీర్ : తెలుగుదేశం పార్టీ నాయకులు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 సెప్టెంబర్)

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కౌన్సిలర్లు ఇసాక్, ప్రతాప్ రెడ్డి, సూరి, అమాన్, చంద్రమోహన్ రెడ్డి, బందెనవాజ్, అల్తాఫ్, నాగూర్ బాషా తదితరులు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నజీర్ గారికి హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ గురించి మరియు పార్టీ నాయకులను గురించి మాట్లాడే ముందు మీ పార్టీ గురించి మీ పార్టీలో నీవు చేసిన ఘనకార్యాల గురించి తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. ఒక ఛానల్ నందు నీవు ఇచ్చిన ఇంటర్వ్యూ లో తానూ తన వార్డు లో ఏంతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీరు అభివృద్ధి ఏమి చేశారు ? ఎక్కడ చేశారు అనే విషయంపై బహిరంగ చర్చకు సిద్ధామా ? అని పేర్కొన్నారు. నిన్ను నమ్మి నువ్వు పోటీ చేసిన 11 వార్డులో నీకోసం నీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన నీ అనుచరులకు నువ్వు చేసిన మోసం నీకు గుర్తు లేదా ? ప్రశాంతంగా ఉన్న ఎమ్మిగనూరు పట్టణంలోని యువతను రెచ్చగొట్టి గొడవలు సృష్టించినది నీవు కాదా ? పట్టణంలో నీవు చేసిన కబ్జా గురించి నీకు గుర్తు లేదా ? ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని ఇప్పటికి తిరిగి ఇవ్వక వారిని వేధిస్తున్నది నీవు కాదా ? మున్సిపాలిటీ జకాయితి డబ్బులు ఎగ్గొట్టినది నీవు కాదా ? ఇలా చెప్పుకుంటూ పోతే నీ నీచరాకీయం అంతే లేనిది. నీవు మా తెలుగుదేశం పార్టీపై మా పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడు అని సూచించారు. తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అనే విషయం ప్రజలందరి తెలుసు అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మిగనూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం సుమారు 33 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తే మీ వైసీపి పాలనలో 5 సంవత్సరాల



కాలంలో నిధులను వాడుకోవడనికి కూడా చేత కాక నిధులు వెనక్కి పంపిణి విషయం నీకు తెలియదా టిడిపి అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల లోనే పట్టణంలో అనేక వార్డులలో వివిధ అభివృద్ధి పనులను మా ఎమ్మెల్యే డా బీవీ జయనాగేశ్వర రెడ్డి పరుగులు పెట్టిస్తుంటే దాన్ని చూసి ఓర్వ లేక ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం గ్రామ సభ బండివారిగూడెం

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది:

ఎన్డీఏ కూటమి నాయకత్వం మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు సూచన మేరకు ఈ రోజు టీ నర్సాపురం మండలం బండి వారి గూడెం గ్రామపంచాయతీలో మన ఇల్లు మన గౌరవం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ నర్సాపురం మండలం ఎంఆర్ఓ కళ్యాణి బండి వారి గూడెం గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ నాళం టీరిష బండివారిగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి టిడిపి సీనియర్ నాయ



కులు నాలం కాశీ టీ నర్సాపురం మండలం జనసేన ప్రధాన కార్యదర్శి సాయిల వెంకటేశ్వర రావు బిజెపి యువ మోర్చా అధ్యక్షులు పాపులు పూర్ణ శేకర్ ఇతర కూటమి నాయకులు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన కాలనీ ఇళ్ల బిల్లును మంజూరు చేస్తారని సకాలంలో ఆగిపోయిన ఇళ్లను మరలా తిరిగి పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు తెలియజేయగలరుఅని వివరించారు.

## రైతు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 28.

రైతు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గెంపూడి.తిరుపతి రెడ్డి,ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడి సాయం కింద 20000 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో తమ కష్టాలు పరిష్కారము అవుతాయని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయింది. వ్యవసాయానికి పెట్టుబడి వరకు బ్యాం



కులు, వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు,కౌలు రైతులు తిరగాల్సి వచ్చిందని డి. తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత,సుఖీభవ 20,000 రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది.కావున 20 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి, దుగ్గంపూడి. తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాత పెట్టుబడి సాయం 20,000 వెంటనే ఇవ్వాలి, 2023ఖరీఫ్,రబ్బీ సీషన్లో, కరువు, తుఫాన్లలో నష్టపోయిన పంటలకు సమగ్ర ఉచిత పంట బీమా అమలు చేయాలి. రెండు లక్షల రూపాయల వరకురైతుల రుణాలురద్దు చేయాలి. వ్యవసాయ మోటార్లకుమీటర్లు బిగించే జీవో నెంబర్ 22నో రద్దు చేయాలి.యజమాని సంతకంతోసంబంధం లేకుండా వాస్తవ కవులు దారులు అందరికీగుర్తింపు కార్డులు ఇవ్వాలి. అన్ని రకాలసంక్షేమ పథకాలుఅమలు చేయాలి.జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి,వెంటనే పూర్తి చేయాలి.పై కోరికల సాధనం కొరకు,ఏపీరైతు సంఘం, ఏపీ కౌలు రైతు సంఘం చేపట్టిన ఉద్యమంలో రైతులు, కౌలు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుర్గంపూడి.తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున బిక్నూర్ కే.జి.బి.వి. పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, స్టోర్ రూం లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సరుకులను పరిశీలించాలని సూచించారు.

స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్లి ఉన్నత స్థానాలను సంపాదించాలని అన్నారు. డిజిటల్ తరగతులను అభ్యసించాలని ఏమైనా సమస్యలు ఉంటే తెలియ



జేయాలని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ పొందేవిధంగా మంచి ర్యాంకులు సంపాదించాలని అన్నారు. హాజరు రిజిస్టర్ లో టీచర్లు, మిగతా స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, వంట్ సిబ్బంది ప్రతి రోజూ సంతకాలు చేయాలనీ, స్పెషల్ ఆఫీసర్ రిజిస్టర్ లను పరిశీలించాలని అన్నారు. క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ కోసం ఇప్పటి నుండే ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పరిషత్ సి.ఈ.ఒ.చందర్ నాయక్, పంచాయతీ రాజ్ ఈ ఈ దుర్గ ప్రసాద్, డిప్యూటీ ఈ ఈ స్వామి దాస్, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## హస్తినకు బిఎంఎస్ నాయకుడు యాదగిరి సత్తయ్య

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

కోల్ ఇండియా యాజమాన్యం న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించనున్న సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య పాల్గొననున్నారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ పి.ఎల్.ఆర్ పెర్ఫార్మెన్స్ లింక్డ్ బోనస్ (పి ఎల్ ఆర్) దీపావళి బోనస్, సంబంధించిన సమావేశం కోల్ ఇండియా యాజమాన్యం నేతృత్వంలో ఆదివారం జరగనుందని అన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.85,500 కోల్ ఇండియా యాజమాన్యం చెల్లించినది ఈ సంవత్సరం 37వేల కోట్ల రూపాయలు లాభాలను ఆశిస్తున్నాం అని అన్నారు. సమావేశంలో పాల్గొనేందుకు సంబంధిత అధికారులు, జాతీయ కార్మిక సంఘాలు బి యం ఎస్, హెచ్ యం ఎస్, ఎ ఐ టి



యు సి, సి ఐ టి యు నేతలు న్యూఢిల్లీకి ప్రయాణం అయినట్లు తెలిపారు. నాలుగు యూనియన్ల నాయకులు బోనస్ విషయంలో చర్చించుకుని యాజమాన్యం ముందు ప్రతిపాదిస్తారని బొగ్గు గని కార్మికులు పనితీరు లింక్డ్ రివార్డ్గా గౌరవప్రదమైన మొత్తాన్ని పొందేలా భారతీయ మజ్దూర్ సంఘ్ కృషి చేస్తుందని అన్నారు.

## తెలంగాణ మనముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా కార్యవర్గం నియామకం

**జిల్లా అధ్యక్షులుగా బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 28:
తెలంగాణ మనముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా కార్యవర్గం శనివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయింది. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ మనముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముది రాజ్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాగి రాములు ముదిరాజ్, చిమ్మనమైన శ్రీనివాస్ ముదిరాజ్,ప్యాట స్వామి ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా తలారి సంతోష్, కార్యదర్శులు గా కొడిచరపు శివరాజ్, వదలపర్తి శ్రీనివాస్,తొంటవాలి యాదగిరి,సంయుక్త కార్యదర్శు లుగా పోచన్నోల గణేష్ , భూమ కిషన్,కోశాధికారిగా అబ్బరబోయిన గంగా రాము లు, అధికార ప్రతినిధిగా పాపన్నపేట శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా భీమరి కుమార్ లు ఏకగ్రీవం కాగా నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శు లు సలేంద్ర శివయ్య, మద్దెల సంతోష్,ముశెట్టి కిష్టయ్య కిరణ్ పాల్గొన్నారు.

## రాక్ వూల్‌లో వేతన ఒప్పందం పట్ల యాజమాన్యం మొండి వైఖరి వీడాలి

- వెంటనే వేతన ఒప్పందం పూర్తి చేయాలి...
- యాజమాన్య మొండి వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన



జహీరాబాద్ నీలగిరి వార్త 28:
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోగల రాక్ వూల్ పరిశ్రమలో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ 8నెలలు గడుస్తున్నా వేతన ఒప్పందం పూర్తి చేయకుండా కాలం వెళ్లదీస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈ వైఖరికి నిరసనగా రెండు రోజులుగా డిమాండ్స్ బ్యాడ్జ్ లతో కూడిన నల్ల రిబ్బిన్లను ధరించి గేట్ వద్ద నిరసన తెలిపి డ్యూటీలకు హాజరు కావడం జరుగుతుందని రాక్ వూల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నారాయణ తెలి పారు. శనివారం రోజు నిరసన చేపట్టిన సందర్భంగా నారాయణ మాట్లా డుతూ యాజమాన్యం తన వైఖరి మార్చుకోవాలని లేని పక్షంలో కార్మికుల ఆందోళనలను ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో కార్మికులు శివరమరావు, మంజూరు, పీరప్ప, లతీఫ్, శ్రీకాంత్, నారాయణ, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మతోన్మాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తేనే అదే భగత్ సింగ్‌కు ఘనమైన నివాళి

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు టీ రాజేష్**



జహీరాబాద్ నీలగిరి వార్త 28:
సంగారెడ్డి జిల్లా ఎస్ ఎఫ్ ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ రాజా శేఖర్ సార్ భగత్ సింగ్ ఫోటో కి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు టీ. రాజేష్ మాట్లాడుతూ నూనూగు మీసాల ప్రాయంలో దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ దేశానికి ఆదర్శం అని సెంట్రల్ లో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఆలోచనలు ఉన్నాయని అన్నారు. నూతన విద్యా విధానం తీసుకువచ్చి అందులో మతాన్ని అంటించే విధంగా చేస్తున్నారని దేశం లో పూర్తిగా మతోన్మాదాన్ని నిర్మూలిస్తేనే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు హరీష్ సభ్యులు మహమ్మద్ అతీక్, సురేష్, ఆకాష్, ఉదయ్, భారత్, కళాశాల విద్యార్థులు కల్యాణి, స్వాతి, లేఖన, మౌనిక, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో పలు రికార్డులు తనిఖీ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణం లో మార్కండేయ నగర్ అంగన్వాడికి సందర్శించి పలు రిపోర్ట్ లు తనిఖీ నిర్వహించిన వరంగల్ జయంట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మి వేములవాడ అంగన్వాడి సెంటర్ విజిట్ ఆఫీస్ స్టాఫ్ రివ్యూ కోసం జిల్లాకి రావడం జరిగింది సెంటర్ బాగుంది అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు సంబంధించిన పోషకాహారం అవగాహన కల్పించడం బాగుందని అన్ని సెంటర్లు ఇలాగే ఉండాలి ఇక్కడ టీచర్ ఆక్టివ్ గా ఉన్నారు అన్నారు పిల్లల హాజరు బాగుంది అన్నారు ఆమె వెంట వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఎసిడిపిఓ సుచరిత అంగన్వాడి టీచర్ కే జ్యోతి ఆయా పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డిబిఎఫ్ విన్నపం



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 28:

మెదక్ జిల్లాలో ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను ఆరికట్టెందుకు చర్యలు తీసుకొవాలని,ఎస్సి ఎస్టి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని,జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ లో తొలగించిన అంబేద్కర్ గారి విగ్రహన్ని తిరిగి పెట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరుతూ దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు విన్నవించిం ది.శనివారంనాడు మెదక్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య కు డిబిఎఫ్ నేతలు దుబాషి సంజీవ్,దాసరి ఎగొండ స్వామి,హన్మకొండ

# దళితుల పై దాడులను అరికట్టండి

దయాసాగర్,బ్యాగరి వేణుల బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు దుబాషి సంజీవ్, దయాసాగర్, డిబిఎఫ్ రాష్ట్ర నేత దాసరి ఎగొండ లు మాట్లాడుతూ మెదక్ జిల్లా లో ఎస్సీ,ఎస్టీ ల పై దాడులు రోజు రోజుకు పెరిగిపో తున్నాయ న్నారు.ఎస్సీ,ఎస్టీ. అత్యాచా రాల నిరోధక చట్టం సక్రమం గా అమలు చేయడం లేదని,చట్టం ప్రకారం నిందితులకు శిక్షలు నామామత్రమేనన్నారు.బాధితులకు అందించాల్సిన తక్షణ సహాయం, నష్టపరిహారం, పునరావాసం మొక్కుబడిగా అందజెస్తు చెతులు దులుపుకుంటున్నారన్నారు.
మనొహార్ బాద్ మండలం గౌతోజిగూడలో డప్పు కొట్టనందుకు దళిత కుటుంబం సామాజిక బహిష్కరణ కేసులో ఏ 1 మాజి సర్పంచ్ వెంకటెశం, ఏ 2 మాజి ఉపసర్పంచ్ రెణుకుమార్ లను తదితరులను అరెస్టు చెయలేదని చైర్మన్ కి పిర్యాదు చేశారు.రక్షణ లేక కుటుంబం భయాందోళనలకు గురవుతున్నదని ప్రధాన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని,బాధితులకు రక్షణ కల్పించాలని, నష్టపరిహారం అందించాలని రాష్ట్ర హైకోర్టు అదేశించిన జిల్లా యంత్రాంగం మొక్కుబడి చర్యలు తీసుకొని చెతులు దులపు కుందన్నారు.
మెదక్ మండలం శమ్నాపూర్ లొ దళిత మహిళలు వినాయకుడికి కొబ్బరి కాయ కొట్టడానికి వెళ్ళితే కులం పేరుతో అవమాన పరిచిన కేసులో నిందితులను అరెస్టు చెయలేదు.డిఎస్పి ఏకపక్షంగా విచారణ చెసి నిందితులను తప్పిస్తూ రాజకీయ గొడవలని అట్రాసిటి కేసును నీరు గారుస్తున్నారన్నారు.ఫరీద్ పూర్ గ్రామంలో రేషన్ షాప్ డీలర్ ఎస్సీ కావడం వల్ల ఏడు బీసీ కుటుంబాలు అతనిపై వివక్షత చూపుతూ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విషయాన్ని రేషన్ షాప్ డీలర్ బాధిత ఎవాను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి ఫిర్యాదు చేసినారు.అంబేద్కర్ విదేశి విద్యానిధి,బెస్ట్ అవలెబుల్ కులాంతార వివాహ జంటలకు ఆర్థిక సహాయం,కల్యాణ లక్ష్మీ తదితర పథకాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు.
సంక్షేమహస్టళ్ళు,గురుకులాలలో సమస్యలురాజ్యమేలు తున్నాయని. కాస్మోటిక్ చార్జీలు నెల నెల అందించడంలెదని,జిల్లా అధికారుల తనిఖీ లు పర్యవేక్షణలేకపోవడంతోఇటివల తూప్రాన్ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులే కొట్టుకునె పరిస్థితితులు దాపురించా యన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణలో పోస్టాఫీస్ చౌరస్తాలో వున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహం తొలగించి సంవత్సరాలు దాటుతున్న నేటికి తిరిగి పెట్టడం లేదన్నారు.శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయలేదన్నారు.మెదక్ పట్టణంలో వున్న ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయాలు బినామిల పేరుతోకట్టబెడుతున్నారని,కొత్త చిరు వ్యాపారులకు, ఔత్సాహిక పారిశ్రామిక వెత్తలకు అవకాశాలు కల్పించడం లేదన్నారు.పౌర హక్కుల దినోత్సవం ప్రతి నెల నిర్వహించడం లేదన్నారు. తమ విన్న పానికి స్పందించిన చైర్మన్ దాడులను ఆరికట్టెందుకు జిల్లా యంత్రాం గాన్ని ఆదేశిస్తామని హామి ఇచ్చారని డిబిఎఫ్ నేతలు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రాజేష్**

జహీరాబాద్ నీలగిరి వార్త 28:
విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మాహ గర్జన ధర్నా నిర్వహిం చారు. ధర్నా అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులను హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ కేసులు నమోదు చేశారని వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని ఎస్ ఎఫ్ ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల రెవిన్యూ కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు టీ. రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా అరెస్ట్ చేయ డం సిగ్గు చేటని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 8000 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్నాయని పేరుకొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని సంక్షేమ హాస్టళ్లు సమస్యలు ఎక్కడిక్కడే ఉన్నాయని ఆరోపించారు.




వెంటనే మెస్ చార్జీలు పెంచాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు దోపిడీ అరికట్టాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఎం. ఈ. ఓ. ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖబర్దర్ రేవంత్ రెడ్డి విద్యా రంగ సమ స్యలు పరిష్కారం చూపకుండా ఉంటే త్వరలో అసెంబ్లీ ము ట్టడి కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టీ జైలులో పంపిన ఎస్ ఎఫ్ ఐ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కమిటీ నాయకులు హరీష్ , మొహమ్మద్ అతీక్, సురేష్, పృథ్వి, ఆకాష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 28:

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.ఈ మేరకు టీయూడబ్ల్యుజే ( ఐ జే యూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు ఉత్తర్వులు జారీ చేశారు.కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో వివిధ దినపత్రికలలో పనిచేశారు. ప్రస్తుతం జిల్లా పైనీర్ దినపత్రిక జిల్లా ప్రతినిధిగా,సిద్దిపేట టైమ్స్ డిజిటల్ దిన పత్రిక డైరెక్టర్ గా,కొనసాగుతు న్నారు.గతంలో ఉమ్మడి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా,జాతీయ కౌన్సిల్ సభ్యునిగా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం, ఉమ్మడి జిల్లాకో కన్వీనర్ గా, మెదక్ పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్ గా పనిచేశారు.తనపై



నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ,లకు కృతజ్ఞతలు. ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా నియమించి నందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామీణ విలేకరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## వక్ఫ్ పేరుతో మా రైతులను వేధిస్తున్నారు

**జేపీసీ ముందు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంత వక్ఫ్ భూ బాధితుల గోసలు వివరించిన న్యాయవాదులు**

జహీరాబాద్ నీలగిరి వార్త 28:
జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు, ఎంపీ డీకే. అరుణ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ జగదాంబికాపాల్ కు సం గారెడ్డి జిల్లా జహీరాబాద్, కోహీర్, న్యాల్కల్, ఝరా సంఘం, రాయికోడ్ మండలాల పరిధిలోని వక్ఫ్ భూ బాధిత రైతుల తరపున న్యాయవాదులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను జాయింట్ కమిటీ ముందు వివరించారు. ఈ సందర్భంగా జేపీసీ ముందు న్యాయవాదులు వాస్తవాలు వివరిస్తూ కొన్నేళ్లుగా పొజిషన్ లో ఉన్నప్పటికీ వక్ఫ్ పేరుతో మా రైతులను వేదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సం గారెడ్డి జిల్లా కోహీర్, న్యాల్కల్, ఝరాసంఘం, జహీరాబాద్ రాయికోడ్ మండలాల పరిధిలో మొత్తం 13000 ఎకరాల



రైతుల భూములు వక్ఫ్ లో ఉన్నట్లు వివరించారు. దీనికి సంభందించి న్యాయవాదులు జెపీసీ ముందు సుమారు 10 నిమిషాలపాటు జహిరాబాద్ పరిధిలోని వక్ఫ్ భూ బాధిత రైతుల బాధలు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుల తరఫున వాదనలు వినిపించిన న్యాయవాదులు, జహీరాబాద్ ప్రాంత రైతు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 25ని సవరణ చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి
- జాక్టోచైర్మన్ రాజగోపాల్ గౌడ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 28:
మెదక్ జిల్లా నిజాంపేట్ మండలంలోని నందిగామ, కల్వకుంట్ల,నార్లపూర్,చల్మెడ నిజాంపేట్,నస్కల్ పాఠశాలల్లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరి గింది. భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పేర్కొంది.11 నుంచి 60 వరకు విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే బోధించడం అనేది పరోక్షంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమే తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ను ఏర్పాటు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుంది.ఒకవైపు కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నింపుతామని మరోవైపు డీఎస్సీ 2008 లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని తెలుపుతూ ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించటం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నాం.జీవో నెంబర్ 25 ద్వారా హేతుబద్ధీక రించితే ఉపాధ్యాయులందరినీ ఎక్కడ ఉంచుతారు.వీరు బోధిం చడానికి పాఠశాలల్లో ఖాళీలు ఉంటాయా,ఈ అంశంపై విద్యాధికారులు ఆలోచించకుండానే, ఉపాధ్యాయ సం





ఘాలతో ఎటువంటి చర్చలు లేకుండానే జీవోలు విడుదల చేయటాన్ని జాక్టో ఖండి స్తుంది. గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సీనియార్టీని గుర్తిం చకుండా ఎం.ఎన్.ఓ.లు ఉన్న వారందరినీ మండల విద్యాది కారిగా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వ డంపై నిరసనను తెలియ జేస్తున్నాం.. ప్రతి మండలానికి ఒక పూర్తి స్థాయి ఎంఈఓ నియమించటాన్ని హర్షిస్తున్నాం.కానీ దీనిలో ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని పాటించి సీనియర్ ప్రధా నోపాధ్యాయులకు ఎంఈఓలుగా బాధ్యతలు అప్పగించాలని జాక్టో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నాయకులు నరేష్, సతీష్, మండలాల బాధ్యులు శ్రీకాంత్,నర్సిములు,ఎల్లం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపుర్ మాజీ యంపిటిసి రాజెందర్ గారి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన్న మాజీ మంత్రి



జహీరాబాద్ నీలగిరి వార్త 28:
జహీరాబాద్ పట్టణం అల్లీపూర్ మాజీ యంపిటిసి రాజెందర్ అనాఆరోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 286 కేసులు పరిష్కారం

**మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ వెల్లడి**





జహీరాబాద్ నీలగిరి వార్త 28:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో ఒక ఎస్ఓపి కేసు, ఒక సివిల్ కేసు, ఒక సైబర్ క్రైమ్ కేసు మరియు 58 బ్యాంకు పిఎల్సీ కేసులు పరిష్కారం కాగా బ్యాంకు పిఎల్సి, ఎస్ఓపి మరియు సైబర్ క్రైమ్ కేసుల నుండి 70,51,537/- రూపాయలు వసూలు అయ్యాయని అలాగే జూనియర్ కోర్టు విభాగంలో 2 సివిల్ కేసులు, 67 క్రిమినల్ కాంపౌండ్ కేసులు, 99 సెకండ్ క్లాస్ కేసులు, 57 అడ్మిషన్ కేసులు పరిష్కారం కాగా 1,72,000/- వసూలు అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలిపారు.

## వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తాకు ఘనంగా సన్మానం

**కాశి అన్నపూర్ణం సత్రం సభ్యులు కేంద్ర మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్**

నీలగిరి వార్త 28:



తిరుపతిలో కాశీ అన్నపూర్ణ సత్రం నూతన కార్యవర్గ సభ్యులు మరియు టీజీ వెంకటేష్ తెలం గాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తకు సన్మానం చేయడం జరిగింది.

# స్టాన్ఫోర్డ్ టాప్ సైంటిస్టుల జాబితాలో జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయం గణిత శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)కు చోటు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ చెందిన గణిత శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ బెజవాడ శంకర్ గౌడ్ కు అరుదైన గౌరవం లభించింది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం , ఎల్సెవియర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో తాజాగా ప్రకటించిన టాప్ 2% సైంటిస్టుల జాబితాలో ఆయనకు చోటు దక్కింది. వరుసగా రెండవ సంవత్సరం ఈ జాబితాలో చోటు చేసుకోవడం అరుదైన విషయం,గణిత శాస్త్ర రంగంలో ఇప్పటి వరకు 128 రీసెర్చ్ పేపర్లను ఆవిష్కరణలను ఆయన చేశారు.వారి అసాధారణ పరిశోధనలతో వరుసగా రెండవ సంవత్సరం ఈ జాబితాలో పదిలం చేసుకోవడం మరో విశేషం అనులేఖనాల ప్రామాణిక గాణంకాలు హెచ్ ఇండెక్స్ వివిధ రకాల సూచికలను పరిగణనకు తీసుకొని ఈ రెండు శాతం శాస్త్రవేత్తల జాబితాను రూపొందిస్తారు.రెక్టర్ డా కె విజయకుమార్ రెడ్డి , రిజిస్ట్రార్ కె వెంకటేశ్వర రావు , ప్రిన్సిపాల్ ద జీవీ నరసింహ రెడ్డి , తోటి ఉద్యోగులు , ప్రొఫెసర్లు ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అభినందనలు తెలిపారు.

# మహా ప్రసాదం మా నమ్మకం

## పరిపాలగుడైన ప్రజా నాయకుడైన రాజకీయ నాయకుడైన ప్రభుత్వ ఉద్యోగస్తుడైన శిక్ష పడాల్సిందే



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ గుడిలో తిరుమల తిరుపతి లో మహా ప్రసాదమైనటువంటి లడ్డు కల్తీ జరిగినందుకు శనివారం రోజు ఆంజనేయస్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేస్తూ క్షమపూర్వక పూజా కార్యక్రమం మరియు సాంఘిక నిరాసన కార్యక్రమాలు జరుపబడ్డాయి.కమిటీ వారు మాట్లాడుతూ. తిరుపతిలో లడ్డు కల్తీ జరిగినందువలన మేము నిరసన కార్యక్రమం తెలిపామని హిందూ సమాజం మొత్తం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని గుడిలలో కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారని . అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టి.రామకృష్ణ .బి రాజు .పంతులు శ్రీనివాస చారి ఎ. సత్తి బాబు శ్రీనివాస్. రూపా రెడ్డి , ఎ. లక్ష్మి టి.రాజేశ్వరి గాయత్రి .భాగ్యలక్ష్మి జి. లక్ష్మణ్ రెడ్డి గోపాల కృష్ణ డి రాజు ఎ. పవన్ కుమార్ సూరజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

# టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ కు ఘనంగా సన్మానం



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 28) :

శనివారం హయత్ నగర్ లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్, నూతనంగా టీపీసీసీ లీగల్ సేల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా నియమితులయ్యేన సందర్భంగా వారి తోపాటు హైకోర్టు సీనియర్ న్యాయవాది, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాపర్తి వెంకటేష్ ను హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అంకురి రవి అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హయత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, మహిళా కార్యదర్శి తూము సరిత, కార్యవర్గ సభ్యులు తూము నాగిరెడ్డి, వేదం సాయి కృష్ణ, సోమపంగు రాజేష్, సీనియర్ న్యాయవాది మోడెమ్ ప్రభాకర్ లు ఉన్నారు.

# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పన్యాల జైపాల్ రెడ్డి నియామకం



ఎల్బీనగర్ నీలగిరి వార్త ( సెప్టెంబరు 28 )

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పన్యాల జైపాల్ రెడ్డి ని నియమించడానికి కృషి చేసిన తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ని శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున జైపాల్ రెడ్డి కలిసి వచ్చి చైతన్యపురి పార్టీ కార్యాలయంలో రాంరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు అందించి శాలువా తో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు,సీనియర్



మైనార్టీ నాయకులు ఎండీ.జానీ భాయ్, జహంగీర్, బాబు గౌడ్, నరేందర్ గౌడ్, ఆనంద్, సతీష్, విజయ్, అరుణ్ అంబేద్కర్, చంద్రశేఖర్ రెడ్డి, షఫీ, శరత్, ఇంతియాజ్, హుస్సేన్, రబ్బానీ, అస్లాం, గోపి, వీరేందర్, అంజి, సంపత్, శ్రీనివాస్, హరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ సెమినార్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



హాల్‌లో "మీట్ ది అచీవర్" అనే కార్యక్రమం డైరెక్టర్ డా. ఏ. రజినీ డిప్యూటీ డైరెక్టర్ డా. జె. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగినేనికన్నయ్యనాయుడు, భారతదేశానికి చెందిన రిటైర్డ్ ఇంజినీర్, సాంకేతిక సలహాదారుడు విచ్చేశారు.

వారు ఈ కార్యక్రమంలో జలవనరుల ప్రాజెక్టులకు సంబంధించిన హైడ్రాలిక్ గేట్లు మరియు హ్యాండ్లింగ్ పరికరాల రూపకల్పన, అభివృద్ధి, నిర్వహణ వంటి అంశాలపై నైపుణ్యాలు మరియు అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అలాగే, తుంగభద్ర డ్యామ్ గేటును స్టాప్ లాక్ టెక్నిక్‌ను ఉపయోగించి ఎలా ఫిక్స్ చేశారన్న వివరాలను సూటిగా వివరించారు. అదే విధంగా సోమశిల, సింగూరు, నాగార్జున సాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల నిర్మాణంలో వారి అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమం చివరలో, విద్యార్థి దశలో ఎంత కష్టపడి చదివితే అంత ఉన్నత స్థాయికి ఎదగగలమని వారికి స్ఫూర్తినిచ్చారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు విచ్చేసి, . నాగిన్నేని కన్నయ్య నాయుడు జల ప్రాజెక్ట్ నిర్మాణంలో చేసిన విశేష సేవలను కొనియాడారు. అనంతరం, ఆయనను చిత్రపటం బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ జీవీ నరసింహ రెడ్డి, డైరెక్టర్ డా. కామాక్షి ప్రసాద్, వివిధ శాఖల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలు , బీసీలకు ఎస్సీ ఎస్టీలకు అనుబంధంగా ఉన్న పార్టీల సమావేశం

## జై బిసి జాతీయ అధ్యక్షులు కస్తూరి గోపాలకృష్ణ జెబిసి ప్రధాన కార్యదర్శి ఆర్కే సాయన్న ముదిరాజ్ పిలుపుమేరకు హాజరైన రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




బీసీలు , బీసీలకు ఎస్సీ ఎస్టీలకు అనుబంధంగా ఉన్న పార్టీల సమావేశం బీసీ సాధికారిక బీసీ భవన్లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు బీసీ నాయకులు బీసీ సంఘాలు ప్రజా స్వరాజ్ పార్టీ ప్రజా ఆజాద్ పార్టీ బహుజన సాధికారిక పార్టీ నాయకులు హాజరై బీసీ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీషన్ కలుపుకొని అధికారం హస్తగతం చేసుకోవాలని తమ తమ అభిప్రాయాలు తెలుపడం జరిగింది రామచంద్ర యాదవ్ తమ సందేశంలో పార్టీలే కాకుండా బీసీ సంఘాలను ఎస్సీ సంఘాలను ఎస్టీ సంఘాలను మైనార్టీ సంఘాలను ఏకం చేసి గ్రామ లెవెల్ నుండి మండలం జిల్లా ముఖ్య పట్టణాలు హైదరాబాద్ వరకు విస్తరించి బీసీలకు అధికారం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని అధికారం హస్తగతం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు అడుక్కుంటే అధికారం రాదు అగ్రవర్ణాల వాళ్లు మనల్ని జెండాలు మోసే కార్యకర్తలుగా బానిసల్లా వాడుకొని ఆడుకుంటున్నారు బీసీ నాయకులు ఎంతమంది ఉన్నా పార్టీలలో ఇరుక్కొని అగ్రవర్ణాల వారికి ఊడిగం చేస్తూ వాళ్ళ మాటకే విలువనిస్తూ బీసీల కు అన్యాయం చేయడం జరుగుతుంది అందుకని మనం బీసీలు ఐకమత్యంతో మన ఓట్లు మనం వేసుకుంటే మనకు తప్పక అధికారం వస్తుంది 54% బీసీలు ఉన్న 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు సరియైన చర్య తీసుకోలేదు గ్రామీణ స్థాయి నుండి హైదరాబాద్ వరకు జనగణన చేసి 42 శాతం రిజర్వేషన్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని రామచందర్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కోరడం జరిగింది ఒకవేళ 42 శాతం రిజర్వేషన్ ఇవ్వని పక్షంలో మేము తిరుగుబాటు చేసి ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలను జరగనీయమని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు ముఖ్యంగా తెలంగాణ కూటమి ఏర్పాటుకు సుగమమైన మార్గం వెతకాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలన్నిటినీ కలుపుకొని తెలంగాణ కూటమిని బలోపేతం చేయాలని బేరి కోరడం జరిగింది మన ఐకమత్యమే మనకు బలం బీసీ ఎస్సీ ఎస్టీ పేదలందరూ మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం తప్పక దక్కుతుందని బీసీ నాయకులకు చెప్పడం జరిగింది. తెలంగాణ కూటమిలో ఏర్పడే పార్టీలో బీసీ సంఘాల ఆర్గనైజేషన్కు తన పూర్తి మద్దతు ఉంటుందని భేరి రామచంద్ర యాదవ్ చెప్పడం జరిగింది బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న మాట్లాడుతూ జేఏసీ లాగా ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో పార్టీలు సంఘాలు ఉండేటట్లు చూసుకొని రథయాత్ర చేయాలని పాత పది జిల్లాలను ముందుగా తమ ఆధీనంలోకి తీసుకొని పక్కా ప్రణాళిక ద్వారా పని చేద్దామని మీ వెంట ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని గోపాలకృష్ణ కి చెప్పడం జరిగింది. ముఖ్యఅతిథి తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు కస్తూరి గోపాలకృష్ణ లాలూ నాయక్ సూర్యప్రకాష్ శేషగిరిరావు వెంకటస్వామి మాజీ ఎంఆర్ఓ మోహన్ రావు మహేశ్వర రావు జడ్చర్ల గోపి బోయ సుశీల్ యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ పెద్దలు అభిమానులు కార్యకర్తలు అందరూ పాల్గొని సమావేశం విజయవంతం చేయడం జరిగింది.

# అన్నమయ్యపురంలో ఆకట్టుకున్న ప్రచోతన్ మ్యూజిక్ అకాడెమీ వారి స్వరార్చన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అన్నమాచార్యుల వారి సంకీర్తనలను, తత్వాన్ని ప్రచారం చేసే నిరంతర యజ్ఞంలో భాగంగా పద్మశ్రీ డా.శోభారాజు ఆధ్వర్యంలో అన్నమయ్యపురంలో ప్రతి శనివారం జరిగే కార్యమం "అన్నమ స్వరార్చన". ఈ కార్యక్రమంలో వర్ధమాన కళాకారులు సంగీత, నృత్య ప్రదర్శలతో అందరినీ అలరించే విషయం తెలిసిందే. కార్యక్రమంలో భాగంగా శనివారం సెప్టెంబర్28వ తేదీన "అన్నమ స్వరర్చాన"లో ప్రచోతన్ మ్యూజిక్ అకాడెమి విద్యార్థులు మిష్క భరద్వాజ్, పృత, హరిణి, ఆనందిని, శ్రీదేవి, లావణ్య, మానస్, సుపర్ణి, సూర్య, దివ్య, తన్మయి, విషిక , గురుభక్తి, మనోన్మణి, దీప్తి, అంజని , నిత్య బృందం "ఎండగాని", " అన్ని మంత్రములు","ఆరగించి", "పలుమరు ఉట్లపండుగను"," సతులాల", " సకల లోకేశ్వరులు" ," సిరుతనవ్వుల వాడు", " కొలనిదోపరికి", "సువ్వి సువ్వి" "గోవింద నామాలు" వంటి చక్కని కీర్తనాలాపన చేసి ప్రేక్షకులను అలరించారు. వీరికి తబలాతో సాయి నారాయణ, కీబోర్డ్ తో గురుప్రసాద్ వాద్యసహకారం అం దించారు. పద్మశ్రీ డా. శోభారాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమానంతరం శోభారాజు కళా కారులను సత్కరించారు. అనంతరం మంగళ హారతి అందించి, అందరికీ తీర్థ, ప్రసాదాలను అందజేయండంతో కార్యక్రమం ముగిసింది.

# మధుయాస్కి గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి



ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 28):

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శనివారం సాయంత్రం బంజారా హిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చాయి.

# నాల విస్తరణ పనులను పరిశీలించిన గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

పలు రోడ్ల ను డ్రైనేజి వ్యవస్థను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, పనులు తుది దశలో ఉన్నాయి అని, అసంపూర్తిగా మిగిలి పోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని, త్వరలో నే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని, పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.

అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు,



వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను ,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

శేరిలింగంపల్లిలో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని, నాల విస్తరణ పనులు చేపట్టడం వలన వర్షాలకు పెద్దగా ఇబ్బంది ఏమి కలగలేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు ఈ ఈ ప్రసాద్ , డి ఈ ఆనంద్, డి ఈ దుర్గాప్రసాద్, ఏ ఈ భాస్కర్, ఏ ఈ సంతోష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, జనార్దన్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సి పి ఆర్ శిక్షణ శిబిరం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



ఉదయం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కునందు వాకర్స్ మరియు కాలనీ వాసులకు సి పి ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్, నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ దీపక్ గార్లు (ఎమర్జన్సీ సర్వీసెస్) విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ " మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము గుండె. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు మరియు లింగభేదంతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం. గుండెలోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికలు) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్ కు ఫోన్ చేయాలి. తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి. అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి. ఎప్పుడైతే హార్ట్ ఎటాక్ ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు .సి పి ఆర్ ప్రక్రియ చేయాలి. సి పి ఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి, కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు. సిపిఆర్ నిర్వహించేటప్పుడు కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి. నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు. ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందే వరకు చేయవచ్చు. ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు. కావున దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం" అని తెలిపారు. " గుండెపోటు లక్షణాలు, గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక, అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము, వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమచేయి, ఎడమ దవడ మరియు కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే, గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంది" అని తెలిపారు.

"ఆరోగ్యమే మహా భాగ్యము. ఆరోగ్యకరమైన ఆహారము, శరీరానికి అనువైన వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండటం అనే అలవాట్లు గుండె ఆరోగ్యానికి రాచబాట వేస్తాయి. కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు, దంత వ్యాధులు, మధుమేహం మరియు కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానము, మద్యపానము మరియు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి. నిత్య వ్యాయామం, నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి. ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, చేపలు, సీజనల్ ఫ్రూట్స్, నట్స్ మరియు డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరుగంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు" అని తెలిపారు. " ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ' యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దాని యొక్క ప్రధాన ఉద్దేశ్యం వ్యాధి రాకుండ గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండ ప్రజలలో అవగాహన కల్పించడం " అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం, ఆనంద్, మోహన్ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రామారావు , కృష్ణమూర్తి , ఇమామ్ మరియు హస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ యువకిశోరం చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్: ఎస్ఎఫ్ఐ




నీలగిరి వార్త, కొండమాల్లెపల్లి కొండమల్లేపల్లి:
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో దేశం కోసం యుక్తవయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశంకోసం ఉరితాడు ముద్దాడిన యోధుడు అని కొనియాడారు. భగత్ సింగ్ పన్నెండేళ్ల వయసులో ఉన్నప్పుడు జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరగగా ఆ సంఘటన ఆయన వ్యక్తిత్వం పై పెను ప్రభావం చూపిందని, ఆ యుద్ధ భూమిని ముద్దాడి అక్కడ రక్తం తో తడిసిన ఆ మట్టిని తన పూజగదిలో పెట్టుకుని నిత్యం పూజించి బ్రిటిష్ వారిపై పగ తీర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాడని ఆయన అన్నారు. 23 సంవత్సరాల వయస్సులో దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఉరికొయ్యలకు ఊయలలూగిన మహోన్నత విప్లవవీరుని అశయాల సాధనలో సమ సమాజ నిర్మాణంలో యువత ముందుకురావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆయన పేరు చెబితే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేదని భగత్ సింగ్ మాటలు తుపాకీ తూటాల కన్నా విలువైన వని ఆయన అన్నారు. నేటి యువత విద్యార్థులు భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నేర్లపల్లి జై చరణ్, భాను, అభి, అఖిల్, విఘ్నేష్, గణేష్, చెన్న, విజయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయం

## జిల్లా ప్రదాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతలు పోతు రమేష్, మొరిశెట్టి లక్ష్మాది సహకారంతో జిల్లా కోర్టు నందు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చిన కక్షిదారులకు అన్నదానం చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రశాంతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ దప్పు మల్లయ్య, అడ్వకేట్ ఫరీద్ బాయ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, పలువురు న్యావాదులు పాల్గొన్నారు.

# 30న సీజ్ చేసిన వాహనాలు వేలంపాట

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ దేవరకొండ స్టేషన్లో వాహనాల వేలంపాట
## ఆసక్తిగల సభ్యులు ఉదయం 10 గంటలకు హాజరై పేరు నమోదు చేసుకోవాలి
## వేలంపాటలో పాల్గొనేవారు రూపాయలు 10,000 డిపాజిట్ చేయాలి
## ఇలాంటి వాహనాలు కొనని ఎడల డిపాజిట్ వాపస్
## ఉదయం 10 గంటలకు ముందస్తు పేర్లు నమోదు చేసుకోవాలి
## దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీ.ఐ శ్రీనివాస్

దేవరకొండ నీలగిరి వార్త
అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిడెంట్ నల్లగొండ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు వివిధ కేసుల్లో సీజ్ చేయబడినటువంటి వాహనాల వేలంపాట ఈనెల 30న ఎక్సైజ్ స్టేషన్ నందు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటనందు పాల్గొనదలచిన ఆసక్తిగల సభ్యులు ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ యందు రూపాయలు పదివేల రూపాయలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోగలరని ఆయన తెలిపారు. ఇటీ వేలం యందు ఎలాంటి వాహనం కొనని యెడల మీ యొక్క డిపాజిట్ తిరిగి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల సభ్యులు వాహనం వేలపాటయందు పాల్గొనుటకు ఆసక్తిగల సభ్యులు ఈనెల 30 ఉదయం 10 గంటలకు హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# బూరుగు పెద మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

## నెల్వలపల్లి గ్రామంలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహం ఆవిష్కరణ
## మాతా పిత్రుల సేవ చేయాలి
## తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేం
## తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కుమారులు
## పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేసిన బూరుగు పెద్ద మల్లయ్య
## ఎంపీ, ఎమ్మెల్యేలను సన్మానించిన రవికుమార్ రాంబాబు
## విగ్రహం ఆవిష్కరించి నివాళులర్పించిన పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్







దేవరకొండ నీలగిరి వార్త
బూరుగు పెదమల్లయ్య ఆశయ సాధన కోసం కుమారులు బురుగు రవి కుమార్ బూరుగు రాంబాబులు తల్లితో కలిసి గ్రామంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన వార్షిక వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహాన్ని నెలకొల్పడం గొప్ప విషయం అని నలగొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని నేల్వలపల్లి గ్రామానికి చెందిన బూరుగు పెద్ద మల్లయ్య గత సంవత్సరం మరణించారు. నేడు ఆయన వర్ధంతి పురస్కరించుకొని గ్రామంలోని తోటలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎంపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనేటి సమాజంలో తల్లిదండ్రులను ఆస్తుల కోసం అంతస్తుల కోసం వృద్ధాశ్రమాలలో వదిలి వెళుతున్నటువంటి తరుణంలో ఆదర్శవంతంగా తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజించుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. రామాయణ మహాభారతంలో తల్లిదండ్రులను పూజించి గౌరవించిన వారు గొప్పవారుగా కీర్తించబడ్డారని ప్రతి వ్యక్తి తల్లిదండ్రులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు . రామాయణమే ఎందుకు ఉదాహరణ అని తెలిపారు. తల్లిదండ్రుల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చు కోలేమని కని పెంచి పెద్ద చేసి ప్రయోజకులు చేసే తల్లిదండ్రులు దేవుళ్ళతో సమానమని తెలిపారు. తరాలు మారిన యుగాలు మారిన తల్లిదండ్రుల ప్రేమ ఆప్యాయతలు మాత్రం ఎప్పుడూ పిల్లలపై ఉంటాయని అదే చరిత్రకు నిదర్శనం అని తెలిపారు. నిత్య శుద్ధ స్వామీజీ వారి గీతా పారాయణంతో ప్రవచనాలను ప్రవచనాలు వినిపించారు. అనంతరం గ్రామంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాచమర్ల ఆర్వేటి, నీల సంజీవ్ కుమార్, ప్రభాకర్, ధనలక్ష్మి,అంగిరేకుల నాగభూషణంసంజీవరెడ్డి, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## విద్యార్థినిలు ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి
## ప్లాస్టిక్ తో నీరు భూమి కాలుష్యం
## పాఠ్యాంశాలలో బోధన
## ప్రతి విద్యార్థిని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడానికి కంకణ బద్దులు కావాలి
## విరివిరిగా మొక్కలు నాటాలి
## సామాజిక మార్పు కోసం విద్యార్థులలో చైతన్యం
## తెలంగాణ రాష్ట్ర గురుకుల డిగ్రీ మహిళా కళాశాల దేవరకొండలో స్వచ్ఛభారత్




దేవరకొండ నీలగిరి వార్త
తెలంగాణ రాష్ట్ర గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు శనివారం స్వచ్ఛభారత్ లో భాగంగా సాయిబాబా గుడి చుట్టూ ఉన్న తండా ప్రాంతాలలో సంయుక్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎ. శ్యామల, ఎ.మీనేశ్వరి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్. శ్వేత మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణమునకు నష్టం కలుగుతుందని పర్యావరణానికి కలుషితం కలుగుతుందని నీరు గాలి భూమి కలుషితం అవుతుందని మూగ జీవులు ప్లాస్టిక్ తినటం వల్ల ప్రాణాలు కోల్పోతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్లాస్టికును నిషేధించాలని ప్రకటించారు. యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఏ శ్యామల, ఎ. మీనేశ్వరి,కృష్ణవేణి, సరిత స్టాఫ్ నర్స్ మేడమ్స్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి మండల ఎంఈఓని సన్మానించిన టీపీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి




దేవరకొండ నీలగిరి వార్త
విద్యా వ్యాప్తి కోసం కృషిచేసి కొండమల్లేపల్లి మండలాన్ని విద్యా వ్యవస్థలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నూతన ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ కృషి చేయాలని పీసీసీ సభ్యులు కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావును ఆయన శనివారం వివిధ సంఘాల నాయకులతో కలిసి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు బదిలీలతోపాటు పదోన్నతలను కల్పించి ఎంఈఓ లను గా బాధ్యతలను అప్పజెప్పడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబంజారా సేవ సంఘం అధ్యక్షులు లాలునాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, సీనియర్ నాయకులు భీంసింగ్,సీనియర్ నాయ కులు కోట్ల




జగదీష్,మాజీ సర్పంచ్ రవి నాయక్ మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు,మాజీ వార్డు సభ్యుడు బొడిగే శంకర్, జేమ్ల నాయక్, సీనియర్ నాయకులుమాజీ సర్పంచ్ రాము నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ రాజు రాణి నాయక్,మాజీ వార్డు కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ అనిత రాములు నాయక్ సన్మానించడం జరిగింది.

# ప్రతి గ్రామం స్వచ్ఛదనం పచ్చదనంతో ఉండాలి: ఎంపీడీవో

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28
మునగాల: మండలపరిధిలోని బరాఖాత్ గూడెం,గ్రామంలో ప్రతి గ్రామం స్వచ్ఛదనం, పచ్చదనంతో, ఉండాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ సూచించారు,బరాఖాత్ గూడెం గ్రామంలో స్వచ్ఛతా హి సేవాకార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. చీపురు పట్టి చెత్తను ఊడ్చి పారిశుద్ధ్య పనులుచేపట్టారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవాకార్యక్రమం మునగాల మండలవ్యాప్తంగా విజయవంతంగా నడుస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతిఒక్కరూ మొక్కలునాటడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అనిఅన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పై సిబ్బంది అప్రమత్తంగాఉండాలని సూచించారు. విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.ప్రజలఆరోగ్యం కొరకు ఎక్కడ కూడా మురుగునీరు నిలువలేకుండాచూడాలని అన్నారు. అదే విధంగా దోమలు పుట్టకుండా.. కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈకార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి దేవరం శ్వేత, గ్రామప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందితదితరులుపాల్గొన్నారు.







# బూరుగు పెద్ద మల్లయ్య విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





దేవరకొండ నీలగిరి వార్త
చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహాన్ని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై పా ల్గొన్నారు .అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరుగు పెద్ద మల్లయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు. బూరుగు మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బురుగు రవి కుమార్ బురుగు రాంబాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్య క్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,రమావత్ తులిసిరామ్, తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి,సోసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మద్రు రామారావు,శిమర్ల శ్రీను యాదవ్,తదితరులు ఉన్నారు.

# ఎంజి యూనివర్సిటీ నృత్య పోటీలలో దేవరకొండ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినిలు విజయకేతనం

## జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు
## విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణిస్తున్న విద్యార్థినిలు
## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఎన్ .శ్వేత



దేవరకొండ నీలగిరి వార్త
మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జానపద నృత్య పోటీలో తెలంగాణ రాష్ట్ర గురుకుల డిగ్రీ మహిళా కళాశాల దేవరకొండ విద్యార్థినిలు జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలో ద్వితీయ బహుమతి పొందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్వేత యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎ. శ్యామల, ఎ.మీనేశ్వరి, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

# ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటర్ల తుది జాబితా ప్రదర్శన

## ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28
మునగాల:తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల సిద్ధమవుతున్న తరుణంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది పంచాయతీలలో వార్డుల వారీగా జాబితాను సిద్ధం చేశారు, ఇటీవల ఓటర్ల జాబితా ముసాయిదానం పంచాయతీ కార్యాలయాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఓటర్ల జాబితా పై మండలంలోని వివిధ గ్రామాలలో అభ్యంతరాలు వ్యక్తంచేశారు, వీటన్నిటినీ పరిష్కరించిన అధికారులు తుదిజాబితాను శనివారం ప్రకటించారు. 22గ్రామపంచాయతీలు210 వార్డులకు,గాను పలు వార్డులకు సంబంధించిన అభ్యంతరాలను పరిష్కరించినట్లు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసినట్లు మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీగా ఓటర్లతో జాబితాను ఆయా గ్రామపంచాయతీలలో ప్రదర్శనకు పెట్టారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు,ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు దొంగరి సైదులు, జొన్నలగడ్డ సుధాకర్, టి చంద్రశేఖర్, దేవర శ్వేత, కవిత, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించిన ఏసీడీపీఓ





**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 28**

7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా ఖానాపురం ప్రాథమిక ఉన్నత పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు రక్త హీనత లక్షణాలు, కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు. పోషణ మాసం సందర్భంగా సమతులాహారం గురించి, బి.ఎం.ఐ, ఎత్తుకు తగ్గ బరువు, ఆ వయస్సు లో ఎంత ఎత్తు, బరువు ఉండాలి అనే విషయం గురించి తెలియజేసారు.. విటమిన్ ఎన్ని రకాలు, ఏ విటమిన్ లోపం వల్ల ఏ ఏ జబ్బులు వస్తాయి రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తినాలి అనే విషయం గురించి చెప్పటం జరిగింది.. పీరియడ్స్ టైం లో ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ గురించి బాలికలకు తెలియజేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐసిడిఎస్ బి గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రెవిన్యూ కార్యాలయంలో భగత్ సింగ్,గుర్రం జాషువా జయంతి వేడుకలు



**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 28.**

ముదిగొండ మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునిత ఆధ్వర్యంలో భగత్ సింగ్ మరియు గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురి చిత్ర పటాలకు పూల మాలలు వేసి రెవిన్యూ సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్దార్ సునిత మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. అలాగే సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది యూ.డి.సీ నాగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, రమా దేవి,అబ్బాస్, ఆర్ఏ కర్ణ,సత్యానందం,ధరణి ఆపరేటర్ ప్రవీణ్,రఫీ అటెండర్లు జానిమియా,హరిక తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఈడీ దాడులు బీజేపీ చేస్తున్న కుట్ర

### కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ



**తిరుమలయపాలెం/ సెప్టెంబర్28/నీలగిరి వార్త:**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనీ నాయకులను భయపెట్టడానికి, వారి యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బకొట్టడానికి బిజెపి చేస్తున్న కుట్ర అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు . ఈడి దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రజా నాయకుడు నిరుపేదల పెన్నిధి అందరినీ ఆదరించే మనిషిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సజావుగా సాగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ప్రజలను తప్పుదోవ పట్టించి తెలంగాణలో భయభ్రాంతులను అలజడులు సృష్టించడానికి కుట్రతో కక్షపూరితంగా మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి మీద కేంద్ర ప్రభుత్వం ఈడి దాడులు చేస్తుందని కాంగ్రెస్ శివరామకృష్ణ అన్నారు. ప్రజాసేవలో నిరంతరం ఉంటూ ప్రజల శ్రేయస్సును లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల హృదయాల్లో శీనన్నగా పేరుగాంచిన మంత్రి మీద కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలను భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోక తప్పదని ఆయన అన్నారు.

# జర్నలిస్టులకు అండగా నిలిచిన లయన్స్ క్లబ్

### వరద బాధితులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ

### ఆపదలో మేమున్నాం!

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

**ఖమ్మం, సెప్టెంబర్ 28:**

విపత్కర పరిస్థితులలో వరద ముంపు బాధిత జర్నలిస్టులకు ఖమ్మం లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. ఖమ్మం మున్నేరు వరద ముంపులో నిరాశ్రయులైనటువంటి బాధిత ప్రజలను ఆదుకుంటూన్నారు. అందులో భాగంగానే మున్నేరు వరద ముం పు బాధితులైనటువంటి జర్నలిస్టులకు చేయూతగా నిలిచారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, గతంలో ఐఎంఏ జిల్లా కమిటీతో మాట్లాడి వరద ముంపు బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాలు వస్తువుల కిట్లను అందించారు. శనివారం



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 21 మంది బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాలకు సంబంధించిన సరుకులు గోధుమపిండి,గోధుమ రవ్వ, కందిపప్పు, పంచదార, ఉప్పు, కారం, పసుపు, బట్టల సబ్బు, ఒంటి సబ్బు, తోపాటు ఒక టవలు, రెండు దుప్పట్లలను జర్నలిస్టులకు అందజేశారు. స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. మున్నేరు వరద ముంపు నాటినుండి నగరంలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సహకారంతో నిత్యవసర వస్తువులతో పాటు అవసరమైన వస్త్రములు దుప్పట్లను తమ పరిధిలో వారికి అందజేసి ఆపద సమయంలో తోడుగా ఉన్నామన్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఆర్తి గోవిందరావు, లయన్స్ రీజనల్ కోఆర్డినేటర్ డిపిసి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు ఎం దుర్గా నాగేశ్వరరావు టీ కృష్ణారెడ్డి, కవి రచయిత సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, వెంకట కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం

### ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 28:**

ఖమ్మానికి చెందిన ప్రముఖ సాహితీ సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా అందించనున్న పురస్కారాల ప్రదానోత్సవం సభ ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగష్టులో జాతీయ స్థాయి కథలు, కవితల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో మొదటి బహుమతిని ఎస్వికె సంహితనాయుడు(హైదరాబాద్), ద్వితీయ బహుమతిని కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం), తృతీయ బహుమతిని వై.మంజులత (హైదరాబాద్) గెలుచుకున్నారని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను మాచిరాజు కామేశ్వరరావు (హైదరాబాద్), పొత్తూరి సీతారావురాజు(కాకినాడ) గెలుచుకున్నారని తెలిపారు.. పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో మొదటి బహుమతిని నాంపల్లి సుజాత (హైదరాబాద్), ద్వితీయ బహుమతిని చిందం రమేష్ (జగిత్యాల), తృతీయ బహుమతిని పొత్తూరి సీతారామారాజు (కాకినాడ) గెలుచుకున్నారని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను డాక్టర్ ర్యాలీ శ్రీనివాస్(అంబేద్కర్ కోనసీమ), అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) గెలుచుకున్నారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందించనున్నట్లు తెలిపారు. ఈ 6వ వార్షికోత్సవం, పురస్కారాల సభలో సాహితీ ప్రియులు, అభిమానులు, కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## విహారయాత్రను విద్యార్థినులు సంపూర్ణంగా వినియోగించుకోవాలి

### జెండా ఊపి యాత్రను ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 28:**

విహార యాత్రను విద్యార్థినులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) కు వెళుతున్న కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థినీల విహార యాత్రను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటామని, పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసుకోవడం, వాటి విశిష్టతను నలుగురికి తెలిపేందుకు భాగంగా విద్యార్థులను వైల్డ్ లైఫ్ టూరిజం కు పంపుతున్నామని అన్నారు. మన దగ్గర ఉన్న అద్భుతమైన ప్రాంతాల విలువ మనం తెలుసుకోవాలని, మన జిల్లాలో ఉన్న కోట, చారిత్రక ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ రోజు విద్యార్థులు నేచురల్ టూరిజం క్రింద పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) వైల్డ్ లైఫ్ పరిశీలనకు వెళ్తున్నారని అన్నారు. విహారయాత్రకు వెళ్తున్న విద్యార్థినులు యాత్రను సంపూర్ణంగా వినియోగించు కోవాలని, యాత్ర నుంచి ఏం నేర్చుకున్నాం అనే అంశాలపై ప్రతి విద్యార్థిని రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ రామకుమార స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాయిని జమున మాధవ రెడ్డి

### మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్స్‌లకు అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

### సామాజిక న్యాయం మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్స్ ఎన్నికలో

### మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తాం చైర్మన్ డైరెక్టర్స్

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ డైరెక్టర్స్ ట్రేడర్స్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాయిని జమున మాధవ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని కలిగిన కొండమల్లెపల్లి వాస్తవ్యులు నాయిని మాధవ రెడ్డి సతీమణి నాయిని జమున ని మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నామినేట్ చేసిన స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి నాయిని జమున మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



మార్కెట్ కమిటీ కూర్పులో ఎమ్మెల్యే అన్ని వర్గాలకు చోటు కల్పించడం పట్ల ఆయా వర్గాల నుండి హర్షం వ్యక్తమవుతోంది.

కమిటీ: నాయిని జమున మాధవ రెడ్డి (చైర్మన్), . తగుళ్ళ సర్వయ్య(వైస్ చైర్మన్)(బీసీ), డైరెక్టర్లు దేప సుదర్శన్ రెడ్డి(ఓసి),మాధవరం గోవర్ధన్ రావు(ఓసి),పగిడిమర్రి రఘురాములు (బీసీ), పెద్దిశెట్టి సుధాకర్(బీసీ), భూతం సైదులు(ఎస్సీ), ఎస్ డి. దస్తగిరి(మైనారిటీ), నేనావత్ కేశ్య నాయక్(ఎస్టీ), వాంకునావత్ తావుర్య నాయక్(ఎస్టీ), మేకల దీప(బీసీ), గుండెబోయిన రాంబాబు(బీసీ), ట్రేడర్స్ కాయితి నారాయణ్ రెడ్డి, దొడ్డి సుధాకర్, ఎక్స్ అఫిషియో జాలె నరసింహా రెడ్డి పిఏసిఎస్ చైర్మన్- చిత్రియాల.

## దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా సయ్యద్ దస్తగిరి

### తన నియామకానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన దస్తగిరి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా దేవరకొండ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ దస్తగిరిని దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీకి డైరెక్టర్గా నియామకం చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రభుత్వం ఉత్తర్వులను శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ముస్లిం మైనార్టీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ డి దస్తగిరి పార్టీకి ఎంతో సేవలు అందించారని ఆయన సేవలు మరింత పార్టీకి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దస్తగిరి నియామకం పట్ల దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. దస్తగిరి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పీసీసీ సభ్యులు కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి, మార్కెట్ చైర్మన్



నాయిని జమున మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .

## ఎంబీఏ ఫలితాలలో డేర్ విద్యార్థుల హవా







**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 28:**

జేఎన్టీయూహెచ్ ఇటీవల ప్రకటించిన ఎంబీఏ నాలుగో సెమిస్టర్ ఫలితాలలో దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ - ఖమ్మం విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. ఫైనాన్స్ విభాగం నందు షేక్ అయేషా అఫోరోజ్ 78%, ఎండి సోఫియా నికత్ 76%, మౌనిక 74%బీ హెచ్ఆర్ విభాగం నందు టి.శ్రీనివాస్ 78%, పి.శ్రీకాంత్ 76%, షేక్ అఫ్రిన్ 75%, రాజేశ్వరి 74%, గాయత్రి 74% మరియు మార్కెటింగ్ విభాగం నందు ఏ చంద్రు 69% ఉత్తమ ఫలితాలు సాధించారు. భవిష్యత్తులో కూడా కళాశాల నుంచి మెరుగైన ఫలితాలు సాధించాలని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హామీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, ఎంబీఏ ఫ్యాకల్టీ రవి, ప్రవీణ్, వెంకట్ , సతీష్, పుల్లయ్య, సంజన ప్రియాంక, సోమశేఖర్, విద్యాసాగర్, కళాశాల సిబ్బంది ప్రసన్న, మౌనిష, ఉష, త్రివేణి, రెహానా, యశోద, సుజాత, రామకోటి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు లభించేలా కృషి చేస్తాం



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రెస్ అకాడమి మరియు జిల్లా నాయకుల సూచనల మేరకు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్ సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అర్హులైన జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కొరకు అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జి విల్సన్, బాలాజీ, గిరి గౌడ్, అక్కల రాజ, మురళీ యాదవ్, పాండు గౌడ్, నాయుడు, అన్నబత్తుల రమేష్, మహేష్ గౌడ్, మనోజ్, మల్లేష్ గౌడ్, సదానంద చారి, సువర్ణ, ప్రియాంక, జంగిలి శివకుమార్, నరేష్, అమర్ గౌడ్, గడ్డమీద సాయి కుమార్, వినోద్, ఉదయ్, తుపాకుల రమేష్, లియాకత్ అలీ, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమి రూపొందించిన నిబంధనల మేరకు మల్కాజిగిరిలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేవిధంగా ఇండ్ల స్థలాలు పొందేలా కృషి చేస్తామని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జ్ విల్సన్ తెలియజేశారు.

## కర్ర సాముపై ఉచిత శిక్షణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బాలికలను తమ స్వీయ రక్షణలో వీర వనితలు గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కర్ర సాము శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు కుంగ్ ఫు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజున ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ నందు ఇప్పటి వరకు నమోదు చేసుకున్న 56 మంది బాలికలు, వారి తల్లిదండ్రులతో ఉదయం పది గంటలకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఆసక్తి ఉన్న బాలికలు 12 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉచిత శిక్షణ కోసం తమ వివరాలను 9666661254 8801888805 నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు తేది 03 అక్టోబర్ నుండి కర్ర సాము శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.



## అసంపూర్తిగా నిలిచిపోయిన పల్లె దావఖాన బిల్డింగ్ నిర్మాణం పనులు

### నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుమండవ చంద్రయ్య



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28

మునగాల: మండలపరిధిలోని కలకోవగ్రామంలో,అసంపూర్తిగా నిలిచిపోయిన పల్లెబావకాన బిల్డింగుకి నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి,కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య కోరారు,ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, కలకోవ గ్రామంలో డయాబెటిక్ బిపి రక్త బలహీనతల దీర్ఘకాలిక నొప్పులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళటానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనీసం పరీక్షలు చేయించడానికి పల్లె దావఖాన సెంటర్ కింద ఎంబిబిఎస్ డాక్టర్ని అలర్ట్ చేసినారు, వీటితోపాటు ఏఎన్ఎం ఉన్నారు, కానీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేయుటకు బిల్డింగు పూర్తిస్థాయిలో నిర్మాణంజరగలేదు,వెంటనే పూర్తి కావడానికి ప్రభుత్వ సహకారం కోరుతున్నారు, గ్రామప్రజల ఆరోగ్య సౌకర్యార్థం కొరకు ఇట్టి సమస్యను పరిశీలించి,వెంటనే సంబంధించిన అధికారులను ఆదేశించి పూర్తిస్థాయిలో బిల్డింగు నిర్మాణం కొరకు అవసరమైన నిధులు మంజూరుచేయాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీవిద్యాకమిటీ చైర్మన్ పనస పెద్ద శ్రీను, మండవ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు





నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 28:

మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కర్నాటి రామలింగం శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మేయర్ బొంతు రామ్మోహన్ బాలల హక్కుల కమిషన్ సభ్యులుపానుగోటి అంజన్ రావుజడ్పిసి ఏవి రెడీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాలు వేసే నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ నక్క చంద్రశేఖర్, ఉపసర్పంచ్ ఎస్ కె అశ్రాబీ చాంద్, టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య , కామనబోయిన గిరి సీనియర్ నాయకులు ,బిరుదోచు సుదర్శన చారి,కస్తూరి గోవర్ధన్, ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, శనివారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని స్వచ్ఛత హి సేవ కార్యక్ర మంలో మున్సిపల్ కామారెడ్డి పరిధిలో గల 32 వార్డులోని పబ్లిక్ టాయిలెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మాస్ క్లీనింగ్ డ్రైవ్‌లో భాగంగా పబ్లిక్ టాయిలెట్ ను శుభ్రం చేయడం జరిగినది. చుట్టుపక్కల ఉండే ప్రదేశాలను శుభ్రం చేయడం జరిగింది. స్వతహాగా పబ్లిక్ టాలెంట్ క్లీన్ చేయడము మరియు పబ్లిక్ టాయిలెట్ బయట ఆవరణంలో శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్ అనూష మాధురి ప్రసన్న కుమార్,పాత శివ కృష్ణమూర్తి. చాట్ల రాజేశ్వర్, తయబ సుల్తానా సలీం, వనిత రామ్మోహన్,మనసా సురేష్, సానిటరీ ఎస్పై పర్వేజ్, మోమిన్, తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:సెప్టెంబర్ 28

మునగాల:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు,మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో సిపిఎం గ్రామశాఖనాయకులు నరసయ్య సోమపంగు నరసయ్య, అధ్యక్షతన గ్రామసభ మహాసభ నిర్వహించడం జరిగింది, సభప్రారంభానికి ముందుగా సిపిఎంగ్రామశాఖ సీనియర్ నాయకులు ఉయ్యాల లింగయ్య, ఎర్రజెండాను ఎగురవేశారు,ఈమహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులకు ఆదరణ పెరుగుతుందని అన్నారు శ్రీలంకలో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల్లో యువ మార్క్సిస్టు నేత అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అన్నారు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు దేశాలు సంక్షేమంలో ఉన్నప్పుడు ఎర్రజెండా సిద్ధాంతం మాత్రమే విముక్తి కలిగిస్తుందని అన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి మతోన్మాద విధానాలతో దేశ పరిపాలనను అస్తవ్యస్తం చేస్తుందని అన్నారు కార్మికులకు కర్షకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలోపూర్తిగా వైఫల్యం చెందిందన్నారు బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు నత్త నడకన కొనసాగుతున్నాయన్నారు రైతు రుణమాఫీ అందరికీ అమలు చేయకపోవడం సరికాదన్నారు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసే ఇందిరమ్మకమిటీలు రాజకీయాలకతీతంగా నిర్వహించాలన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపే ప్రాధాన్యంగా గుర్తించి పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం సిపిఎం గ్రామకమిటీ కార్యదర్శిగా జూలకంటి కొండారెడ్డిని శాఖ కార్యదర్శిలుగా మార వెంకటరెడ్డి, మొగిలిచర్ల సీతారాములు, బొంత స్వరూప, నందిపాటి శేఖర్, ను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సిపిఎం మండలకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా వీరబోయిన వెంకన్న, బచ్చలకూరి స్వరాజ్యం, రామకృష్ణారెడ్డి,నాగయ్య, గ్రామ శాఖ నాయకులు సోమపొంగు గురవయ్య, కాంపాట అచ్చయ్య, సోమపంగు రమేష్, మొగిలిచర్ల రమేష్, జూలకంటి కరుణాకర్ రెడ్డి, జూలకంటి శ్రీనివాసరెడ్డి, విమలమ్మ,చిర్రా లక్ష్మి, కోడి గురవయ్య, రాచకొండ భగత్ సింగ్, ఉయ్యాల కొండయ్య, మొగిలిచర్ల రాములు, చింతల కాటంరాజు, ఏలుగూరి నాగయ్య, చిర్రసాగర్, శరబంద, కొప్పుల నారాయణ, సర్వేశ్వరరావు, తోట సోమయ్య, జూలకంటి నవీన్ రెడ్డి,హనుమంతు షేక్ కాసింవలి, ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీగౌడ్‌కు కార్యకర్తల ఘన స్వాగతం








ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 28):

విదేశీ పర్యటనను ముగించుకుని నగరానికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్‌కి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో ఎయిర్ పోర్టుకు వచ్చిన వారు.. శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఇటీవలి అమెరికా పర్యటనలో భాగంగా అక్కడ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు చేసేందుకు మధుయాష్కి గౌడ్ కూడా అమెరికా వెళ్ళిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ గారితో పాటు పలు సభలు, సమావేశాలలో పాల్గొన్నారు. ఆ తర్వాత లండన్ వెళ్లిన మధుయాష్కీగౌడ్ 'సౌత్ ఏషియన్ స్టడీస్ ఆఫ్ లండన్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్యానల్ మీటింగ్‌లో కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ కుర్షిద్, సీడబ్ల్యూసీ మెంబర్ గురుదీప్ సింగ్ సప్పల్ గార్లతో కలిసి పాల్గొన్నారు. లండన్ నుంచి నేరుగా హైదరాబాద్ కు వచ్చారు. ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ నుంచి భారీ కాన్వాయ్ తో బంజారాహిల్స్ లోని ఇంటికి చేరుకున్నారు.

## కృష్ణవేణి టెక్నో స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

### సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఉత్సవాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని సాయినగర్ లో కృష్ణవేణి టెక్నో స్కూల్ ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చే పూలను అత్యంత భక్తితో పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ బతుకమ్మ వేడుకల్లో ఉందని అన్నారు అందరికీ బతుకునిచ్చే అమ్మవారిని గౌరీ మాతగా కొలుస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకునే సందర్భం అన్నారు మరి ఎక్కడ లేని విధంగా ప్రకృతిని ఆరాధించే గొప్ప బతుకమ్మ పండుగకు తెలంగాణ పండుగగా పేరు ఉందన్నారు బతుకమ్మ దసరా పండుగ లపై విద్యార్థులు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది అలాగే దసరా దుర్గాదేవిపై విద్యార్థులు ఆలపించిన శ్లోకాలు అత్యంత అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలాడుతూ చివరన బతుకమ్మ నిమజ్జనాన్ని చేశారు.

## మునగాల, మండలప్రజలకు విజ్ఞప్తి నేడే ఉచితకంటి వైద్య శిబిరం

### సామాజిక కార్యకర్త గంధం సైదులు






మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28

మునగాల: మండల కేంద్రంలో నేడే మునగాల హై స్కూల్ లో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు శంకర కంటి ఆసుపత్రి(హైదరాబాద్) మరియు సనేలా హెల్త్ వారి సహకారంతో మునగాల కు చెందిన సామాజిక సేవా కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గంధం సైదులు అలియాస్ ఈనాడు సైదులు గారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం" నిర్వ హించబడుతుంది. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారిని ఉచితంగానే బస్సులో హైదరాబాద్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తర్వాత తీసుకువస్తారు.మరియువారికి భోజనవసతికూడాకల్పిస్తారు. పరీక్షలు చేయించుకునేందుకు వచ్చేవారు తమ ఆధార్ కార్డు తో పాటు సెల్ నెంబర్ ఒక జత బట్టలు మరియు గతంలో ఏదైనా జబ్బులకు సంబంధించి మందులు వాడుతున్నట్లయితే అట్టిమందులరికార్డులుతీసుకుపోవాల్సిందిగా కోరుచున్నాము. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు పత్రికాప్రకటన ద్వారా తెలిపారు.

## ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కార అవార్డును

### అందుకున్న న్యూప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: సెప్టెంబర్ 28

మునగాల: మండలకేంద్రానికి చెందిన న్యూ ప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచనీ కృష్ణమూర్తి, ఉత్తమ ప్రైవేట్ విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా లక్ష్మీ గార్డెన్ లో ప్రముఖవిద్యావేత్త ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ చేతులమీదుగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభాపురస్కారా అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంచాని కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రైవేటు విద్యారంగంలో గత 35 సంవత్సరాలుగా విద్యనుఅందిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి నందు గాను మా సేవలనుగుర్తించి ఈ పురస్కార అవార్డును అందించి నందుకు, అక్షరఫౌండేషన్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు,

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ విజయవంతం

### విజయవంతం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు యేల్ల పోశెట్టి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హరిహర కళాభవన్ నందు జరిగిన కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల ఫోరం పక్షాన కళాభివందనములు గత ఆరు సంవత్సరాలుగా ఉద్యమకారుల కొరకు మీరు చేస్తున్న సేవ చాలా గొప్పది మీ యొక్క అడుగుజాడల్లో మా కళాకారుల మందరం నడుస్తామని తెలియజేస్తూ ఉద్యమకారుల ఆశాజ్యోతి కళాకారుల కళాబంధు డాక్టర్ చీమ శ్రీనివాసు రావు రాష్ట్ర అధ్యక్షులు కి శ్రీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి టీవీ ఛానల్ ప్రతినిధి వెంగల భాస్కర్ గారికి అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు అందరికీ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి దాదాపుగా 220 మంది కళాకారులు పాల్గొని కళా ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు కళాకారినీలు అందరికీ మరియు మాకు ఆర్థిక సాయం అందించిన ఉద్యమ నాయకులకు కళాభివందనములు ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి ఉద్యమ కారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ అధ్యక్షులు బొజ్జ కనకయ్య జిల్లా సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకళ విభాగం కనపర్తి హన్మాండ్లు నారాయణ గుమ్మడి రాయలసీమ గౌడ్ శంకరయ్య లక్ష్మీరాజ్యం శ్రావణపల్లి లక్ష్మీనారాయణ రమేష్ చారి రాజయ్య మరి మల్లేశం కళాకారులు తదితరులు పాల్గొన్నారు.